నేటి దినపత్రిక
# సూర్య
www.surya.com

శుక్రవారం
12 జులై
2024
పేజీలు 8

# అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్

## అభివృద్దే లక్ష్యం

- రాబోయే రోజుల్లో నీటి సమస్య లేకుండా చేస్తాం
- శరవేగంగా మచిలీపట్నం పోర్టు నిర్మాణం
- జిల్లా కలెక్టర్‌తో కలసి జిల్లా అభివృద్ధి పనులు, సమస్యలపై సమీక్షించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా అభివృద్దే ప్రధాన లక్ష్యంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను అన్ని విధాలుగా అందిస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మిగతా 3లో...

## చదువుకొనేదెలా..?

- ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీ'జులుం'
- భారీగా పెంచి వసూలు చేస్తున్న యాజమాన్యాలు
- అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు
- గగ్గోలు పెడుతున్న తల్లిదండ్రులు




పిల్లలకు మెరుగైన విద్య కోసమో లేక ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్లనో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరుస్తున్నారు. డబ్బున్న వారి మాటలెలా వున్నా మధ్యతరగతి వర్గాలు సైతం వాటి వైపే మొగ్గు చూపుతున్నారు. వారి బలహీనతల్ని ఆసరాగా చేసుకుంటున్న ప్రయివేటు, కార్పొరేటు యాజమాన్యాలు భారీగా ఫీజులు దండుకుంటున్నాయి. ఈ ఫీజుల భారం భరించలేం బాబోయ్ అని గగ్గోలు పెడుతున్న పరిస్థితులు నెలకున్నాయి.

– నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు

...3లో

KALLAM HARANADHAREDDY INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS
KHIT



Sri. Kallam Haranadhareddy, B.A., B.L.
Founder Chairman - Kallam Group




Courses Offered :
35 COMPANIES
405+ offers in the A/Y - 2023-2024
Rs. 32 Lakhs worth of Merit Scholarships every Year

B.Tech Programs
★ Computer Science and Engineering (CSE)
★ CSE (Artificial Intelligence and Machine Learning)
★ CSE (Artificial Intelligence and Data Science)
★ Information Technology
★ Electronics and Communication Engineering
★ Electrical and Electronics Engineering
★ Mechanical Engineering
★ Civil Engineering

M.Tech Programs
★ Civil (Structural Engineering)
★ Mechanical Engineering (Thermal Engineering)
★ Computer Science and Engineering
★ ECE (VLSI & Embedded Systems)

MCA
★ Master of Computer Application

MBA
★ Master of Business Administration

BCA
★ Bachelor of Computer Application

Diploma
★ Electrical and Electronics Engineering
★ Mechanical Engineering
★ Electronics and Communication Engineering
★ Computer Engineering

67 YEARS KALLAM GROUP
Commited to Quality

OUR RECRUITERS 2023-24:

| | | | | |
|---|---|---|---|---|
| accenture 4 Offers (4.50 LPA) | HEXAWARE 23* Offers (4.50 LPA) | Deloitte. 1 Offers (4.50 LPA) | Tech Mahindra 4* Offers (4.00 LPA) | 1 Offers (5.39 LPA) |
| EXCELR 31 Offers (3.00 LPA) | Justdial 29 Offers (2.75 LPA) | Destination codegnan 38 Offers (3.00 LPA) | GLOWTOUCH 104* Offers (2.50 LPA) | LogSkim 45 Offers (3.30 LPA) |
| 5 Offers (6.00 LPA) | ALLSEC 63 Offers (3.00 LPA) | KodNest 12 Offers (3.00 LPA) | BAJAJ FINANCE 3 Offers (3.60 LPA) | 5 Offers (3.3 LPA) |
| Qspiders Global 39 Offers (3.60 LPA) | SKILLWINNER 2 Offers (3.00 LPA) | skolar 4 Offers (6.00 LPA) | SNOVASYS 3 Offers (5.00 LPA) | sts 29 Offers (2.75 LPA) |
| DigitalTrust 1* Offers (6.00 LPA) | genpact 5 Offers (3.00 LPA) | SUTHERLAND 45 Offers (3.00 LPA) | VisAI Labs 1* Offers (6.00 LPA) | [24]7.ai 6 Offers (3.60 LPA) |

COUNSELLING CODE : EAPCET / PGECET / ICET / ECET & POLYCET KHIT
E-mail : kaesguntur@gmail.com
www.khitguntur.ac.in
KALYAN ADS
NH-16, 10th Km, Behind Kallam Textiles Ltd., Chowdavaram, GUNTUR.
City Office : H.No.4-20-9, 2nd Lane, Opp. KLP Public School, JKC Nagar, Gujjanagundla Center, Guntur-6. ✆ 2272345, 9985520795.

## ఘనంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె వర్ధంతి



**పొన్నూరు మేజర్ న్యూస్:** కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె గారి వర్ధంతి సందర్భంగా పొన్నూరు లక్ష్మీ స్టూడియో నందు డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆనాడు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని కెమెరా సృష్టించటం వల్ల ప్రస్తుతం ఫోటోగ్రాఫర్లు జీవనపాధిగా ఉపయోగపడుతుందన్నారు. ఎన్నో టెక్నాలజీ పరంగా మార్పులు వచ్చినప్పటికీ దాని మూలమైన కెమెరాను కనుగొన్న డాగురె ను మరువ రాదన్నారు. ఫోటోగ్రఫీ మిత్రులంద రూ ఆయనను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ చేసుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ మిత్రులు డిబిజి తిలక్, బి ప్రసాద్, వీరారెడ్డి, షేక్ రహమతుల్లా ,మస్తాన్ ఎండి గౌస్, జిలాని, నరసింహారావు, వెంకటేశ్వరరావు రాజారెడ్డి , ఎండి రషీద్, సూర్య, వీరాంజనేయులు హనుమంతు, ఇంటూరు రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యం కందిపప్పు



**పొన్నూరు మేజర్ న్యూస్:** నిత్యావసరాల ధరల స్థిరీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ నందు తక్కువ ధరలకు అందించే నాణ్యమైన స్టీమ్ బియ్యం , దేశవాళీ కందిపప్పు అందించే స్టాల్ ను గురువారం స్థానిక తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోరి ధరలను స్థిరీకరించేందుకు నాణ్యమైన నిత్యవసరాలను తక్కువ ధరలకు అందించే నిమిత్తం రైతు బజార్ నందు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. స్టీమ్ బియ్యాన్ని కేజీ 49 రూ.లకు, సాధారణ బియ్యాన్ని కేజీ 48 రూ.లకు, దేశవాళీ కందిపప్పును కేజీ 160 రూ.లకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బివి చౌదరి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు ,తెదేపా, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని యాజమాన్యా పాఠశాలలో స్కాట్ యూనిట్స్ స్థాపించాలి




**(గుంటూరు సిటీ మేజర్ న్యూస్):** జిల్లా భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి. శైలజ తో భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ అకడమిక్ క్యాలెండర్ తయారు చేయడానికి స్కాట్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి గుంటూరు జిల్లా విద్యాశాఖ జిల్లా సెక్రెటరీ ఏం ఏడుకొండలు అధ్యక్షతన సమావేశాని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి శ్రీనివాసరావు సూచనలతో గుంటూరు జిల్లా అకడమిక్ క్యాలెండర్ 24 25 రూపొందించరు. జిల్లాలో స్కాట్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు ప్లాన్ అఫ్ యాక్షన్2024 25 తయారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి శైలజ మాట్లాడుతూ అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలో యూనిట్లు ఏర్పాటు చేయాలని పి ఎం శ్రీ స్కూల్లో యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గుంటూరు డిస్టిక్ అసోసియేషన్ మెంబర్స్ ఉప విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వరరావు , ఎస్ ఓ సి పి శ్రీనివాసరావు , ఏఎస్ఓసి ఎస్.కె నజీర్ , ఎం ఏడుకొండలు, డైరెక్టర్ కుమార్., ఇ. అనిల్ కుమార్, శ్రీహరి, నరేష్, కామాక్షి, ప్రసన్న కుమారి మల్లేశ్వరి, వర కమల కుమారి పాల్గొన్నారు

## నల్లపాడు స్టేషన్ సిఐగా వంశీధర్



**గుంటూరు:** నల్లపాడు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె. వంశీధర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వహిస్తూ... శాంతిభద్రతలు కాపాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు సీఐకి సూచించారు. ప్రస్తుతం పని చేస్తున్న నరేష్ కుమార్ వి.ఆర్ కు బదిలీ అయ్యారు.

# హెల్మెట్ వినియోగంపై జడ్జీలు, న్యాయవాదులు అవగాహన ర్యాలీ



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి పట్టణంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళగిరి కోర్టు ప్రాంగణం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గౌతమ్ బుద్ధ రోడ్ సెంటర్ సీతారామ కోవెల, ఆర్టీసీ డిపో రోడ్డు నుండి బస్టాండ్ మీదుగా కోర్టు ప్రాంగణం వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి వై నాగరాజు మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో హెల్మెట్ ను వినియోగించాలని సూచించారు. అనుకోని విధంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్లు ప్రాణాపాయం నుండి కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ రామకృష్ణ, అడిషనల్ జూనియర్ జడ్జి కే సురేష్ బాబు, మంగళగిరి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో బియ్యం కందిపప్పు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే : మొహమ్మద్ నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గురువారం గుంటూరు రైతు బజార్లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణం గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ప్రారంభించారు అనంతరం నసీర్ మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో కందిపప్పు బియ్యం ధరలు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పౌర సరఫరాల శాఖ ద్వారా మిల్లర్ నుండి హోల్సేల్ గా ప్రాసెస్ చేసి అందిస్తున్నారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర రూ.180 నుండి 200 రూ లుగా ఉంటే ఈ షాపుల ద్వారా కేజీ 160 రూపాయలకే అందజేస్తున్నారు. అలాగే బహిరంగ మార్కెట్లో కేజీ బియ్యం ధర 55 రూ నుండి 60రూ లుగా ఉంటే ఈ షాప్ ద్వారా కేజీ 48 రూపాయలకే అందజేస్తున్నారు . గుంటూర్ నగరంలో 17 షాపుల ద్వారా కందిపప్పు బియ్యం తక్కువ ధరకు అందిస్తున్నారని సామాన్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు అందిస్తున్న చిరుకాను కానీ ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అనంతరం రైతు బజార్లోని షాపులను పరిశీలించి శానిటేషన్ను మెరుగుపరచాలని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ను ఆదేశించారు.రైతు బజార్ను మరింత అభివృద్ధి చేయడానికి డి పి ఆర్ ను తయారుచేయాలని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి రైతులు బాజా చుట్టుపక్కల ఉన్న పార్కింగ్ ఇతర స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి, 4వ వార్డ్ అధ్యక్షులు రబ్బాని, కొనకళ్ళ సత్యం, కుద్దూస్, వేల్పూరు కిరణ్,అల్లం బాజీ,సాదిక్తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పేరిట దోపిడీకి తెరలేపిన కూటమి ప్రభుత్వం



**పొన్నూరు మేజర్ న్యూస్** రాష్ట్ర విభజన అనంతరం అమలు పరచలేని హామీలు ఇచ్చి 2014 లో అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం ఆనాడు నీరు చెట్టు పేరిట చెరువుల మట్టి , గ్రావెల్ తవ్వకాల ద్వారా కోట్లు గడించి దోచుకొని హామీలను అమలు పరచకుండా ప్రజలను మోసం చేసిందని, 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలుపల్చుకుంటూ అమలుపరచడంతో పాటు మేనిఫెస్టోలో లేని ప్రజలకు అవసరమైన హామీలను సైతం అమలుపరిచి ప్రజల మన్ననలు పొందారని వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలంటే చంద్రబాబు ఒంటరిగాఅధికారంలోకి రాలేమని గ్రహించి జనసేన బీజేపీతో కూటమి గట్టి 2024 లో తిరిగి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇసుక దోపిడీకి తెరలేపారని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య దుయ్యబట్టారు. స్థానిక ఆయన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గేరా సుబ్బయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు వైసిపి కార్యకర్తలపై దాడులు చేయటం కేసులు పెట్టడం ద్వారా సరికొత్త సాంస్కృతికి తెరలేపారని ఆయన పేర్కొన్నారు. అమలు కాని హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ ను ఏ విధంగా అమలుపరిచాలన్న విధివిధానాలు ఇప్పటివరకు లేవని ఆ ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారో ఇప్పటివరకు క్యాలెండర్ ను చేయలేదని ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యాలెండర్ ను రూపొందించి ప్రతి పథకాన్ని నియమ నిబంధనలతో అమలుపరిచారని ఆయన గుర్తు చేశారు. వాలంటీర్ల వ్యవస్థను పక్కనపెట్టి పాలన సాగించడం సరికాదని , కరోనా సమయంలో వాలంటీర్లు చేసిన సేవ మరువ రానిదని, తిరిగి వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని ఆయన కోరారు .ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై చేస్తున్న దాడులను ఆపి ఇచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టాలని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# గుంటూరు నగర అభివృద్ధికి సహకరించండి



### జిల్లా కలెక్టర్ ను కోరిన గుంటూరు మేయర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు నగరాభివృద్ధికి సహకారం అందించాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన యస్. నాగలక్ష్మి ని కోరారు. గురువారం గుంటూరు జిల్లాకు నూతనంగా నియమించబడిన కలెక్టర్ ను కలెక్టరేట్ నందు మర్యాదపూర్వకంగా కలిసి బోకేతో సత్కరించి, నగరాభివృద్ధి పై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గతంలో గుంటూరు నగర పాలక సంస్థకు కమిషనర్ గా విధులు నిర్వహించిన సమయంలో నగరంలో రోడ్ల విస్తరణ,మౌలిక సదుపాయాల కల్పన మరియు శివారు ప్రాంతాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ముఖ్యంగా పుష్కరాల సమయంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి,పుష్కరాలకు వచ్చే యాత్రికులకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ గా వచ్చిన నాగలక్ష్మి, గతంలో నగర పాలక సంస్థ కు కమీషనర్ గా విధులు నిర్వహించినందున, గుంటూరు నగరం పై పూర్తి అవగాహన కలిగి ఉంటారని, కావున గుంటూరు నాగరాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# పకడ్బందీగా ప్రజా పంపిణీ వ్యవస్థ



- సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు
- ఈ దిశగా సమష్టి భాగస్వామ్యంతో ప్రభుత్వం విశేష కృషిచేస్తోంది
- రాష్ట్ర వ్యాప్తంగా 284 ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం, కందిపప్పు విక్రయం
- త్వరలో చక్కెర, చిరు ధాన్యాలు వంటివి కూడా అందించేందుకు చర్యలు
- బియ్యం పక్కదారి పట్టడంపై ముమ్మర దర్యాప్తు
- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సామాన్యులకు సరసమైన ధరల్లో నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషిచేస్తోందని.. ఇందులో భాగంగా బియ్యం, కందిపప్పును అందించేందుకు రైతుబజార్లలో 284 ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించినట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం విజయవాడ, ఏపీఐఐసీ కాలనీ రైతు బజార్లో మంత్రి నాదెండ్ల మనోహర్.. స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సిద్ధార్థ్ జైన్, డైరెక్టర్ వీరపాండ్యన్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ జి.శేఖర్‌బాబు, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ తదితరులతో కలిసి బియ్యం, కందిపప్పు ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. కిలో కందిపప్పు రూ. 160, కిలో బియ్యం (స్టీమ్డ్ బీపీటీ) రూ. 49, కిలో బియ్యం (బీపీటీ రా రైస్) రూ. 48కే అందించే ఈ కౌంటర్ ద్వారా వినియోగదారులకు సరుకులను అందించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వివిధ సంక్షేమ పథకాలతో పాటు నిత్యావసర సరుకులను సరసమైన ధరల్లో సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు అధికారులు, రైస్ మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు తదితరుల సమష్టి భాగస్వామ్యంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల సమస్యను తమ కుటుంబ సమస్యగా భావించి, పరిష్కరించాల్సిన బాధ్యత వీరందరిపైనా ఉందన్నారు. నిత్యావసర సరుకుల ధరల స్థిరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బయట కిలో కందిపప్పు రూ. 181 ఉండటం వల్ల సామాన్యులు ఇబ్బందిపడుతున్నారని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రమంతా ఒకే ధర అమలుకావాలనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకోవడం జరిగిందని.. హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు, సూపర్ మార్కెట్లు వంటి వాటిలో కూడా రూ. 160కే కిలో కందిపప్పును అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా చక్కెర, చిరుధాన్యాలు వంటివి కూడా అందించేందుకు కృషిచేస్తున్నామని.. వినియోగదారులు ఈ ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. రైతులతో పాటు వినియోగదారులకు కూడా లాభం చేకూరేలా పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు రూ. 1,600 కోట్లు బకాయిపెట్టి వెళ్లిందని.. రైతుల సంక్షేమాన్ని, క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ. 1000 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన రూ. 600 కోట్లను త్వరలోనే అందించనున్నట్లు వెల్లడించారు.

**ఎక్కడా ఎలాంటి అవినీతి జరక్కుండా పీడీఎస్ అమలు:**

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను ఎక్కడా ఎలాంటి అవినీతి లేకుండా లోటుపాట్లకు తావులేకుండా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పేదలకు చెందాల్సిన బియ్యం పక్కదారిపడితే చర్యలు తప్పవన్నారు. ఒక్క కాకినాడలోనే 43,249 మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందని.. సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సామాన్యులకు అందాల్సిన సరుకులు వారికి సరైన విధంగా అందాల్సిందేనని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ డీఎం కె.నాగమల్లిక, డీఎస్‌వో జి.మోహన్‌బాబు, లీగల్ మెట్రాలజీ అధికారి ఎ.కృష్ణచైతన్య, అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మహాత్మా గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ (గొల్లపూడి) ప్రెసిడెంట్ పరుచూరి నాగేశ్వరరావు, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ భాస్కరరావు, జిల్లా ప్రెసిడెంట్ రవి, రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ కరుణాకర్, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి " ప్రపంచ జనాభా దినోత్సవం " పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ కేటగిరీలలో గెలుపొందిన వారిని లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. పి.పి.ఐ.యు.సి.డి కేటగిరిలో ఎం.సంధ్యారాణి(రూ.5000), వ్యాసక్టమి కేటగిరీలో జె. రంజిత్ కుమార్, (రూ.5000), తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతి "అంతర" కేటగిరి క్రింద డా. భారతి (రూ.5000) ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ వాసెక్టామీ సర్జన్ క్రింద డాక్టర్ పి. రామారావు, జిజిహెచ్ గుంటూరు, (రూ.7000), ఉత్తమ పి. పి.ఐ.యూ.సీ.డీ. సర్జన్ కింద డాక్టర్ మానస, డిహెచ్ తెనాలి, (రూ.8000) ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్.కే. విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ సి.హెచ్. రత్న మన్మోహన్, డి.పి.ఎం.ఓ, పద్మజ,ఎస్.ఓ, ఏ జయప్రసాద్ డెమో, ఉమా జోస్ఫిన్, ఏ.ఎస్.ఓ పాల్గొనడం జరిగింది.



## అభివృద్దే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జిల్లాలోని పలు అభివృద్ధి పనులు, పెండిరగ్ సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల పురోగతి, జల జీవన్ మిషన్ పథకం, ప్రకాశం బ్యారేజ్ దిగువన నిర్మించ తలపెట్టిన మరో రెండు బ్యారేజీల నిర్మాణం, ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణం, సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్ నిధులు, మచిలీపట్నం పట్టణ అభివృద్ధి తదితర అంశాలపై విభాగాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయని, ముఖ్యంగా తీర ప్రాంతాల్కైన అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో తాగునీటి సమస్య తీర్చేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి మంచినీటిని అందించేందుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని, అందుకు సంబంధించిన పనులను సమర్థవంతంగా నిర్వహించగలిగే ఏజెన్సీకి పనులను అప్పజెప్పే విధంగా చూడాలన్నారు. మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మచిలీపట్నం పోర్టు పనులు దాదాపుగా సంవత్సరం నుండి నిరాటంకంగా కొనసాగుతూ ప్రస్తుతం 20 శాతం మేర పనులు పూర్తయ్యాయని అధికారుల ద్వారా తెలుసుకున్న ఆయన, ప్రణాళిక ప్రకారం 16 బెర్తుల నిర్మాణానికి గాను మొదటి దశలో నాలుగు బెర్తుల నిర్మాణాన్ని నిర్దేశిత సమయానికి పూర్తిచేయాలని పోర్టు అధికారులకు సూచించారు. రూ.250 కోట్లతో భారతమాల ప్రోగ్రాం ద్వారా పోర్టు కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, కేంద్ర ప్రభుత్వం నుంచి సంబంధిత నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ప్రకాశం బ్యారేజ్ దిగువన ప్రతిపాదించిన రెండు బ్యారేజ్ ల నిర్మాణాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెనమలూరు మండలం చోడవరం, అదే విధంగా మోపిదేవి మండలం బండికొల్లంక వద్ద నాలుగు టిఎంసిల చొప్పున నీటి నిలువ సామర్థ్యంతో నిర్మిస్తామన్నారు. వీటి ద్వారా పరిసర ప్రాంతాలకు రానున్న కాలంలో సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయని, బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృష్ణా జిల్లా నుండి అమరావతి రాజధానికి తూర్పు బైపాస్ నిర్మాణం చేపడతామని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో చర్చించినట్లు ఎంపీ తెలిపారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో డ్రైనేజీ, తాగునీటి సమస్య ప్రధానంగా నెలకొందని, రాబోయే రోజుల్లో ఈ సమస్యలను అధిగమించేందుకు అమృత్ స్కీమ్ ద్వారా ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మచిలీపట్నం నగరంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎంపీ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ ఎం వాణి, మచిలీపట్నం నగర కమిషనర్ బాపిరాజు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాస్, రైట్స్ టీం లీడర్ విశ్వనాథం, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ద్వారా అమలు చేయబడే పథకాలకు అర్హులైన లబ్దిదారుల గుర్తించి సదరు సంక్షేమ పథకాలు అర్హులందరికి అందెటట్లు అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సూచించారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో వివిధ సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సాంఘీక సంక్షేమ శాఖ, ఎస్.సి కార్పొరేషన్ , బి.సి సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ , గురుకుల పాఠశాల , విభిన్నప్రతిభావంతులు సంక్షేమ శాఖలపై అధికారులతో సంబంధిత శాఖలలో చేపడుతున్న సంక్షేమ పథకాలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూధన రావు మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్ధులకు అందిస్తున్న మెనూ రేట్లు పెంచాల్సి వుందని , వారంలో అందించే ఆహారపదార్ధాల జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. బియ్యంకు సంబంధించి బడ్జెట్ ఇంకా కేటాయించనందున అప్పుగా తీసుకుంటున్నామని తెలియజేశారు. బిల్డింగ్ రిపేర్స్ కు బడ్జెట్ కేటాయించలేదన్నారు. స్థానిక ఏ. సి కాలేజే ఎదురుగా 2013 వ సంవత్సరంలో అంబేద్కర్ భవన్ మంజూరు అయిందని , నేటికి భవన నిర్మాణం పూర్తి అవలేదని , అందులో స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బి.ఆర్.స్టేడియం ప్రక్కన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణపనులు నిధులు లేక ఆగిపోయిందని , దీని నిర్మాణానికి రూ. 90 లక్షల అవసరం అని తెలిపారు. జిల్లాలో అత్యాచార , మర్డర్ కేసులలో బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాల్సి వుందని , ఎనిమిది కేసులలో నాలుగు కేసులకు సంబంధించి పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని , రెండు కేసులలో 50 శాతం , మిగిలిన రెండు కేసులకు నష్టపరిహారం అందించాల్సి వుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## చదువుకొనేదెలా..?

(మొదటిపేజీ తరువాయి)

**మాయ మాటలు చెప్పి..** తమ పాఠశాలల్లో చేర్పించండి. విద్యార్థులకి ఉజ్వలమైన భవిష్యత్తును ఇస్తాం అంటూ ఆకర్షనీయమైన ప్రకటనలతో యాజమాన్యాలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వలలో వేసుకుంటున్నాయి. ఆయా విద్యాసంస్థల ప్రతినిధులు పదే పదే విద్యార్థుల ఇళ్లకు తిరుగుతూ తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి విద్యా వ్యాపారం అనే ముగ్గులోకి దింపుతున్నారు. పుస్తకాలు, నోటు బుక్కులు, టైలు, బెల్టులు తామే తక్కువ ధరకు అందిస్తామంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. మే, జూన్ అంతా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల ఆదేశాలతో సంబంధిత నిర్వాహకులు, ఉపాధ్యాయులు ఈ హడావుడి చేశాయి. మరికొన్ని పాఠశాలలైతే ఏకంగా టీచర్లకు టార్గెట్స్ ఇచ్చి మరీ ఈ తరహా వ్యవహారాన్ని కొనసాగించాయి. ఇక మరికొందరు యాజమాన్యం జీతాలు ఇవ్వాలంటే కొత్త విద్యార్థులను చేర్పించాలని హుకుం జారీ చేశారు. దీంతో పగలు, రాత్రి తేడా లేకుండా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ తమకి తోచిన రీతిలో కుటుంబ సభ్యులను మభ్య పెట్టి కొంత అడ్వాన్స్ కట్టించుకున్న సందర్భాలు ఉమ్మడి జిల్లా పరిధిలో చాలానే ఉన్నాయి.

**డొనేషన్ల పేరుతో..** ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరించాయి. రెట్టింపు, అంతకు మించి ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి. ప్రతీ సంవత్సరం రూ.5 నుంచి రూ.20 వేలు వరకు పెంచి వసూలు చేస్తున్నారు. డొనేషన్ల పేరుతో తల్లిదండ్రులను దోచేస్తున్నారు. ఏడాది పొడవునా ఫీజుల రూపంలో ప్రయివేటు స్కూళ్లు రూ.20 వేల నుంచి రూ.60 వేలు. కార్పొరేట్ పాఠశాలలు రూ.లక్షల్లో దోచుకుంటున్నారు. పుస్తకాలకు రూ.5 వేలు నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నారు.

**అధికారుల నియంత్రణ ఏది..?..** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నా అధికారుల నియంత్రణ లేకపోవడంతో తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నాయి. మరోవైపున నిబంధనలను ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు తుంగలోకి తొక్కుతున్నాయి. పదోతరగతి, ఇంటర్ చదివిన వారితో తక్కువ జీతాలు ఇచ్చి విద్యార్థులకు పాఠాలు భోధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా విద్యార్థులు చదువుల్లో వెనుకబడి పోతున్నారు. వేలకు వేలు ఫీజులు కట్టినా ఫలితం మాత్రం రావడంలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


## పాస్పోర్ట్ పోయినది

కంజుల మనోహర్ రెడ్డి సన్నాఫ్ శ్రీనివాసరెడ్డి మేరకపూడి గ్రామం ఫిరంగిపురం మండలం గుంటూరు జిల్లా కు చెందిన నా ఒరిజినల్ పాస్పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల నాకు గాని ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ వారికి గాని అప్పగించవలసిందిగా కోరుచున్నాను... నా సెల్ నెంబర్

**79952 01014**

## 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టళ్ల మెస్ చార్జీలు విడుదల చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు రోహిత్ ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ 6 నెలలుగా హాస్టళ్లకు ఇచ్చే మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో హాస్టళ్ళు అప్పుల సంక్షోభంలో కూరుకుపోయాయి. తక్షణమే విడుదల చేసి ఉపశమనం కల్పించాలని కోరడం జరిగింది. కాస్మోటిక్ చార్జీలు కూడా 5నెలల నుండి పెండింగ్లో ఉన్నాయి. హాస్టల్లకి ట్యూషన్ లు లేని కారణంగా 10వ తరగతి విద్యార్థులు సైతం రాత్రి వేళల్లో హాస్టల్ బయటికి ట్యూషన్ కు వెళ్లాల్సి వస్తుంది, హాస్టల్లో శాశ్వత ట్యూటర్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. గతంలో నిర్ణయించిన మెనూకు రేట్లను సక్రమంగా నిర్ణయించని కారణంగా మెనూ అమలులో సమస్యలు వస్తున్నాయని, మెనూ అమలకు నిర్ణయించిన మెనూ చార్జీలకు వ్యత్యాసం ఉందని తెలపడం జరిగింది. హాస్టళ్లకు సరిపడా వర్కర్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి హాస్టల్‌కు ముగ్గురు వర్కర్లను నియమించండి అని కోరడం జరిగింది. జీవో నెంబర్ 77 ని రద్దు చేసి పీజీ చదువుకునే విద్యార్థులకు విద్యా దీవెన మరియు వసతి దీవెన ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ సమస్యలను పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు, సమస్యలు అన్నిటిని ముఖ్యమంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఆనంద్, నరేంద్ర, రామకృష్ణ, చారి, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై

## విద్యార్థి తల్లిదండ్రులు దాడి



**వినుకొండ, మేజర్ న్యూస్:** పట్టణంలోని విష్ణుకుండి నగర్ నందుగల వాసవి పాఠశాలలో విద్యాభ్యాసం ఫీజ్ కన్నా అధిక మొత్తంలో ఫీజ్ చెల్లించినట్లు బిల్లు ఇవ్వనందుకు విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యంపై దాడి చేశారు. వివరాల్లోకి వెళ్లగా ఓ విద్యార్థి తండ్రి బొట్లగుంట శ్రీనివాసరావు పాఠశాల యాజమాన్యాన్ని ఎక్కువగా ఫీజు చెల్లించినట్లు బిల్లు ఇవ్వాలని ఒత్తిడి చేసారని,అందుకు తాము నిరకరించడం తో అది మనసులో పెట్టుకుని గత రాత్రి స్కూల్ డైరెక్టర్ అయిన నాగోతు నాగలక్ష్మి, భర్త ప్రిన్సిపల్ నాగోతు అనిల్ కుమార్‌పై దాడికి పాల్పడ్డారని తెలిపారు. బొట్లగుంట శ్రీనివాసరావు మరికొందరితో కలసి విద్యార్థుల ఎదుట దాడికి దిగి తీవ్రంగా గాయపరిచారని గాయాలతో వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులైన పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ ఘటన పై వినుకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

### ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో డయేరియా పై అవగాహన



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో డయేరియా పై అవగాహన, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం స్వర్ణలత మాట్లాడుతూ వర్షాకాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, మంచినీరు కలుషితం అవడంతో డయేరియా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. వీటిపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం స్వర్ణలత, డాక్టర్ సుధాకర్, సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ, డి బాబు, బి వెంకటరమణ, పాల్గొన్నారు.

# ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలి

## ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలో డయేరియా కేసులు నమోదు కావడంపై స్థానిక పరిస్థితులను పరిశీలించేందుకు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, యరపతినేని నిఖిల్ క్షేత్ర స్థాయిలో పర్యటన చేశారు. లెనిన్ నగర్, మారుతీ నగర్ వార్డులలో పర్యటించి డ్రైనేజ్ నిర్వహణ పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో చికిత్స పొందుతున్న డయేరియా బాధిత కుటుంబాలను పరామర్శించారు. వైద్యారోగ్య శాఖ అధికారులతో కలిసి డయేరియా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలందరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. డి ఎం హెచ్ ఓ బుచ్చన్న సమాచారం మేరకు మొత్తం ఇప్పటి వరకు 39 డైరీ కేసులు నమోదయ్యాయన్నారు. వారికి ప్రాణాపాయం లేదని తెలిపారు. ముఖ్యంగా లెనిన్ నగర్, మారుతి నగర్ ప్రాంతాల నుండి ఎక్కువ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. పట్టణంలో సరఫరా చేసే పంపు హౌస్లలో రెండిటిలో తేడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. కృష్ణా నది నుండి వచ్చే నీటి సరఫరా పైపుల్లో లీకేజీలు ఉన్నట్లు గుర్తించి సరఫరా నిలిపివేసినట్లు తెలిపారు. బోర్ వాటర్ తీసుకోవడం ద్వారానే డయేరియా సోకిందన్నారు. ల్యాబ్‌కు పంపించిన నమూనా పరీక్షలు త్వరలోనే వివరాలు తెలుస్తాయన్నారు. ఈ రెండు కాలనీలో మురుగునీరు పారుదల లేకపోవడం వల్ల, నీరు నిలవ ఉండి ఇటువంటి పరిస్థితులు తలెత్తయన్నారు. ఆర్ఓబి ప్లాంట్లను కూడా పరీక్షలు పంపాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్ధ్య పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పట్టణంలోని మిగతా చోట్ల కూడా నీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. మరలా రెండు రోజుల్లో ఈ ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. ఈ వర్షాకాలంలో ప్రజలు మన వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని ప్రజలకు సూచించారు.

# డెక్కన్ క్రానికల్ ది బాధ్యతారాహిత్యం

## ఆధారాలు లేకుండా కథనాలు రాయడం సరికాదు : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శాఖ స్టీల్ ప్లాంట్ పై డెక్కన్ క్రానికల్ ఇంగ్లీష్ పత్రిక ప్రచురించిన వివాదాస్పదమైన కథనంపై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటన ద్వారా స్పందించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా డెక్కన్ క్రానికల్ పత్రిక కథనాలు రాయడం సరికాదని, డెక్కన్ క్రానికల్ ది బాధ్యతారాహిత్యం అని ఎమ్మెల్యే జీవీ ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై తప్పుడు వార్తలు రాస్తూ రాజకీయ లబ్ధి కోసం వేలాది మంది కార్మికులను శోభకు గురిచేసిన డెక్కన్ క్రానికల్ పై చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై యూటర్న్ తీసుకుందని డెక్కన్ క్రానికల్ పత్రిక తప్పుడు కథనం ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని సృష్టించడం చట్ట విరుద్ధమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసేందుకు డెక్కన్ క్రానికల్ నీలి మీడియా పక్షాన చేరి తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పబ్లిక్ సెక్టర్ లోనే కొనసాగించేలా కృషి చేస్తున్నామని మాట్లాడితే, కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పై యూ టర్న్ తీసుకుందని డెక్కన్ క్రానికల్ నీలి మీడియా తప్పుడు వార్తలు రాయటం సరికాదన్నారు. అందరి మనోభావాలతో కూడుకున్న విశాఖ ఉక్కు ప్లాంట్ పై ఇలాంటి సమయంలో దుష్ప్రచారం చేయటం దురదృష్టకరమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేద్దామనుకున్న జగన్ రెడ్డి ఇటువంటి వార్తలు తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# ప్రపంచ స్థాయిలో మెరుగైన ప్రదర్శన చూపాలి

- తెలుగు క్రీడాకారులకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందచేయాలి
- పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్యను అభినందించిన తులసి ధర్మచరణ్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెనాలి మండలం కఠేవరం గ్రామానికి చెందిన పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్యను వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి దర్మచరణ్ మంగళవారం వేద సీడ్స్ కార్యాలయంలో అభినందించారు. జూన్ 6 నుండి 9వ తేదీ వరకు రాజస్థాన్ లో జరిగిన 13వ నేషనల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో 84o కిలోల సబ్ జూనియర్ విభాగంలో జ్ఞాన దివ్య పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ధర్మచరణ్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ తెలుగు క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందచేయాల్సిన అవసరం ఉందని, మహిళా క్రీడాకారులు చాలా అరుదుగా క్రీడల్లో రాణిస్తున్నారని, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్య లాంటి వారి వెన్నంటే ఉండి మరింత ఉత్తమ ఫలితాలు సాధించేలా తోడ్పాటును అందచేయాలని అన్నారు. పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో గుంటూరుకు చెందిన ఆడబిడ్డ ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో రాణించడం ఎంతో గర్వకారణంగా ఉందని, ఇలాంటి వారిని ప్రోత్సహించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ లో జరగబోవు ఇంటర్నేషనల్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ వెళ్లనున్న జ్ఞానదివ్యకు ఆర్థికంగా తోడ్పాటును ఇస్తానని ధర్మచరణ్ హామీ ఇచ్చారు. భవిష్యత్ లో మరిన్ని పతకాలను సాధించి దేశానికి మరింత పేరు తీసుకురావాలని ధర్మచరణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానదివ్య తండ్రి నాగం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఈనెల 14వ తారీఖున వినుకొండ పట్టణంలో నిర్వహించబోయే ఉచిత కంటి మెగా వైద్య పరీక్షా శిబిరంలో భాగంగా బుధవారం నూజెండ్ల మండలంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పాతచెరుకుంపాలెం, వి.అప్పాపురం, నూజెండ్ల, పమిడిపాడు మతరాజు వారిపాలెం, నాగిరెడ్డిపల్లి, చింతలచెరువు, మృత్యుంజయపురం, అయినవోలు, పెద్దవరం, భూమయ్యపాలెం, కొత్తజడ్డావారిపాలెం, గ్రామాల్లో మొత్తం 1318 మంది కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 351 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఈనెల 14వ తారీకు ఆదివారం వినుకొండ పట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షుగరు, బిపి పరీక్షలు, నిర్వహించి విడతల వారీగా శంకర్ కంటి ఆసుపత్రి పెద కాకాని పంపి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది అని ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జీ.వి రమణారావు తెలిపారు. అలాగే శుక్రవారం బొల్లాపల్లి మండలంలోని రేమిడిచర్ల, గుమ్మనంపాడు, అయ్యన్నపాలెం, రెడ్డిపాలెం, జయంతి రామాపురం, మేళ్లవాగు, పమిడిపాడు గరికపాడు గ్రామాలలో కంటి శుక్లాలు నిర్ధారణ కేంద్రము నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శంకర్ హాస్పటల్ సిబ్బంది నాగబాబు, రాంబాబు, రాజు, స్కైలాబ్, గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి పాల్గొన్నారు.

# ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ పిటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవము వేడుకలను గురువారం డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయము నందు అధ్యక్షులు డీజీ విన్సెంట్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జోన్ అసిస్టెంట్ సెక్రటరీ కే హరిబాబు హాజరై జెండా ఆవిష్కరించారు. పల్నాడు జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్కే ఖాజా హాజరై మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషిచేసిన రాష్ట్ర నాయకులను గూర్చి వారు చేసిన సేవల గురించి వివరించారు. డిపో కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ చేసిన ఇరవైనాలుగు రోజుల సమ్మె,కారుణ్య నియామకాలు, పే స్కేల్,జీత భత్యాలు వార్షిక ఇంక్రిమెంట్లు మొదలగునవి ఉద్యోగులకు అవసరమైన కార్యక్రమములు నిర్వహించడంలో యూనియన్ క్రియాశీలకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నాయకులు టి ఎస్ రావు,గ్యారేజీ కార్యదర్శి గణపవరం శ్రీనివాసరావు,సిసిఎస్ డెలిగేట్,టి రాంబాబు,ఎస్ కె జానీ,ఎస్ కె బాజీ,ఏ బ్రహ్మం,ఏ ఆంజనేయులు,అన్నపూర్ణ,టి సురేష్,ఎం ఎం వలి,బి పేరయ్య,కె ఎల్ నారాయణ,శివా నాయక్,ఎస్ ఎస్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న ఖాతాదారులందరికీ వెంటనే బంగారం ఇవ్వాలి



**క్రోసూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దొడ్లేరు జీడీసీసీ బ్యాంకు వద్ద జరిగిన ఆందోళనలో పాల్గొన్న రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ దాదాపు సంవత్సరం క్రితం బ్యాంకు సిబ్బంది అప్రైజర్ నాగార్జున వలన మిస్సయిన బంగారాన్ని ఖాతాదారులకు ఇచ్చి, సమస్యను వెంటనే పరిష్కరించాలని లేకుంటే మరొకసారి బ్యాంకు ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శివ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే 220 ఖాతాదారుల సమస్య పరిష్కారం అయిందని, మరలా 80 మంది ఖాతాదారుల పరిశీలించి 2వ సారి ఎంక్వయిరీ చేపట్టి (గతంలో బ్యాంకు వారు గుర్తించిన & మిగిలిన పేర్లు కలిపి) సమస్యకు పరిష్కారాన్ని కృషి చేస్తున్నామని ఖాతాదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. బ్రాంచ్ మేనేజర్‌కు అర్జీ అందజనేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆవుల ఆంజనేయులు, రావెళ్ల వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తిమ్మిశెట్టి హనుమంతరావు, కెవిపిఎస్ నాయకులు కత్తుల గోపికృష్ణారెడ్డి, రావూఫ్, పెద్దిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, కళ్యాణి బాయ్, అనంతరామిరెడ్డి, ఎన్ భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాపు అభివృద్ధి పథకాలను మరలా పునరిద్ధరించండి

### కాపు కార్పొరేషన్ ఎండీ కృష్ణమూర్తికి వినతిపత్రం అందచేసిన కాపు సంఘ నాయకులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-2019 సంవత్సరంలో అధికారంలో ఉన్న తెదేపా ప్రభుత్వం కాపు, తెలగ, ఉపకులాల అభ్యున్నతికి ఎన్నో మంచి పథకాలను ప్రవేశపెట్టిందని, మరలా ఆ పథకాలను వెంటనే అమలు పరిచి కాపు కుల అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని కాపు కార్పొరేషన్ ఎండీ కృష్ణమూర్తికి తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సంఘం సెక్రటరీ బాలిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరులో కాపు భవనం నిర్మాణం త్వరలో మొదలు పెట్టేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన చంద్రన్న స్వయం ఉపాధి, గ్రూప్ ఎమ్ ఎస్ ఎమ్ ఈ, చందన్న విదేశీ విద్యాదీవెన, చంద్రన్న విద్యోన్నతి, నైపుణ్యాభివృద్ధి , స్టూడెంట్ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ పథకాలు, కాపు భావనాలు తదితర కాపు అభివృద్ధి కార్యక్రమాల వలన ఎంతోమంది కాపు, ఉపకులాల వారు బాగా అభివృద్ధి చెందారని, అలాంటి తోడ్పాటును మళ్ళీ అందచేయాలని కోరారు. ప్రజాగళంలో, మ్యానిఫెస్ట్ లో ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల చొప్పున కావు అభ్యున్నతి నిధులను విడుదల చేస్తామని ఇచ్చిన హామీలు నేరవేరుస్తారన్న పూర్తి నమ్మకం తమకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలా చలపతిరావు , రేపల్లె నవీన్ , చెమిటికంటి కిరణ్ , తుమ్మల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం: కొమ్మాలపాటి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** కార్యకర్తల కుటుంబాలకు తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండల పరిధిలోని ఎమ్మాజీగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రామనబోయిన పెద్ద అల్లయ్య ప్రమాదవశాస్తూ మరణించిగా పల్నాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీ పెద్దలతో మాట్లాడి వాళ్ల కుటుంబానికి అండగా నిలబడ్డారు. కార్యకర్త సంక్షేమ నిధి నుంచి వారి కుటుంబ సభ్యుల అకౌంట్ కి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషిచేశారు. బాధితుల కుటుంబ సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కన్నాను పరామర్శించిన కొమ్మాలపాటి



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ గురువారం సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ను ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారిని గుంటూరులో వారి నివాసంలో కలసి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సత్తనపల్లి నియోజకవర్గం స్థితిగతులపై ముచ్చటించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని పెద్దకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరారు. గురువారం పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ విలేఖరి ఆజాద్‌కు ఘన సన్మానం



**వినుకొండ, మేజర్‌న్యూస్ :** డిపో ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యూనియన్ కార్యాలయము నందు గురువారం ఎంప్లాయిస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ విశాలాంధ్ర విలేఖరిగా ఎన్నిక కాబడిన యార్లగడ్డ చంద్రశేఖర్ ఆజాద్ ను ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు షేక్ ఖాజా మాట్లాడుతూ ఆజాద్ పత్రికా రంగంలో నీతి,నిజాయితీగా విశేష సేవలు అందించారన్నారు. కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ కార్మిక పక్షపాతి,సౌమ్యుడు,పత్రికా రంగంలో స్నేహపూరిత వాతావరణం లో విధులు నిర్వహించి నవ్యక్తి అని భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఆజాద్ కు అభినందనలు తెలియజేసి సాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు,గ్యారేజీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోవిందపురం బల్ల కట్టు వేలంపాట



**మాచవరం, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 10 గంటలకు మాచవరం మండలం గోవిందపురం కృష్ణా నదిపై బల్లకట్టు ప్రయాణం నిర్వహించేందుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్ తెలిపారు. షీల్డ్ కవర్ టెండర్ ద్వారా ఈ వేలంపాటలో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు. 2024 నుండి 2025 సంవత్సరానికి గాను జులై 1 తేదీ నుండి 31 మార్చి 2025 వరకు 9 నెలల పాటు బల్లకట్టు ప్రయాణం కొనసాగించవచ్చునన్నారు. గోవిందపురం నుండి చింత్రియాల రేవు వరకు ఈ బల్లకట్టు ప్రయాణం కొనసాగుతుందని ఆయన అన్నారు. ముందుగా ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని నిబంధనలు పాటించాలని ఎంపీడీవో సూచించారు.

## చిన్న వెంకయ్య మరణం ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి తీరని లోటు



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని విప్పర్ల గ్రామానికి చెందిన కొమ్ము చిన్న వెంకయ్య గురువారం తెల్లవారుజామున అనారోగ్యం కారణంగా మరణించారు. ఎంఆర్‌పీఎస్ మొదలైనప్పటి నుండి ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొనేవారు. ఎంఆర్‌పీఎస్‌కు సంబంధించిన అన్ని కార్యక్రమాలకు సహకరించే మంచి మనసున్న వ్యక్తి అని, ఎంపీఎస్ పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు వేమవరపు జీవన్ మాదిగ న్నారు. మండలంలో ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి ఎనలేని సేవ చేసిన గొప్ప ఉద్యకారుడు వెంకయ్య అని ఎంఆర్‌పీఎస్ పెదకూరపాడు నియోజకవర్గం సీనియర్ నాయకులు నందిగం దేవదాసు మాదిగ గారు తెలిపారు. వెంకయ్య గారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పీఎస్ మండలం అధ్యక్షులు. జడ సుబ్బు మాదిగ, ఎంఆర్‌పీఎస్ మండలం అధ్యక్షులు. కొడవటి కృపరావు మాదిగ, ఎంఆర్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి సిద్దెల దిలీప్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొని వెంకయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు.

## భారతీయ న్యాయ సంహిత చట్టాలపై అవగాహన



**రెంటచింతల మేజర్ న్యూస్ :** ఇటీవల భారతీయ న్యాయవస్థలోని చట్టాలలో మార్పులు వచ్చాయని ఈ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ రెంటచింతల మండల సూపర్వైజర్ వై శ్రీదేవి, జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రెంటచింతల మండల పరిధిలోని మిట్టగుడి పాడులోని కేజీబీవీ పాఠశాలలో మిషన్ శక్తి భారతీయ న్యాయ సంహిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ న్యాయ సంహిత చట్టాలలోమహిళలు బాల బాలికల సంరక్షణ కొరకు రూపొందించిన చట్టాలపై అవగాహన కల్పించేందుకు వందరోజుల పాటుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లైంగిక నేరాల గురించి, స్త్రీలపై దాడులు చేయడం, సామూహిక అత్యాచారం, వరకట్న వేధింపులు, వివాహానికి సంబంధించిన నేరాలు, పిల్లలపై జరిగే నేరాల గురించి రూపొందించిన నూతన చట్టాల గురించి పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

- యుఎస్-450 మిరప విత్తనాల వలన నష్టపోయిన రైతులు
- ఒక ఎకరానికి లక్ష రూపాయలు ఇవ్వాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆమంచి విజ్ఞాన కేంద్రంలో మిర్చి బాధిత రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి.గోపాలరావు మాట్లాడుతూ గత ఖరీఫ్ 2023-24 సీజన్లో అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామంలో 100 మంది రైతులు 250 ఎకరాల వరకు యుఎస్ - 450 రకం మిర్చి పంట వేసి నష్టపోవడం జరిగిందని , ఈ విషయమై పంట మొదటి దశలోనే పూత, పిందె సరిగా రాకపోవడంతో కంపెనీవారిని & అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ రైతులకు ఎటువంటి ప్రయోజనం జరగలేదని, వెంటనే సమస్యను పరిశీలించి ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. రైతులు కంపెనీ వారిపై ఒత్తిడి తీసుకొని రావడం వలన సెప్టెంబర్ నెలలో కంపెనీవారు పంటలను పరిశీలించి జనవరి నెల నుండి పంట వస్తుందని చెప్పటంతో రైతులు వేచి చూశారు. మార్చి నెల వరకు వేచి ఉప్పటికీ ఎటువంటి పంట రాకపోవడంతో రైతులు ఆందోళన మొదలయ్యి స్థానిక హార్టికల్చర్ ఆఫీసర్ & వ్యవసాయ అధికారి గార్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కంపెనీ వారు పంటలను పరిశీలించి మీకు నష్టపరిహారం చెల్లిస్తానని చెప్పి ఆరు నెలలు కావస్తున్నప్పటికీ, రైతులను ఆందోళన మొదలైందని , వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట రైతు సంఘం మండల కార్యదర్శి రావెళ్ల వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యులు ఆవులు ఆంజనేయులు, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు తిమ్మిశెట్టి హనుమంతరావు, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు కత్తుల గోపికృష్ణారెడ్డి , తాళ్ళచెరువు రైతులు కిషోర్ రెడ్డి , ఏ.కస్పా రెడ్డి , తిరుమలరెడ్డి అశోక్ రెడ్డి , తుమ్మ రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల యజమానులు తప్పనిసరిగా లైసెన్సులను కలిగి ఉండాలి

### ఉద్యాన శాఖ అధికారి శ్రీ నిత్య



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని నర్సరీల యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని మండల ఉద్యాన శాఖ అధికారిని శ్రీ నిత్య తెలిపారు. పెదకూరపాడు మండల పరిధిలోని పరస గ్రామంలో గల నర్సరీలను సందర్శించారు. నర్సరీ యజమానులకు పలు సూచనలు చేశారు. నర్సరీ ఎంట్రన్స్ లో బోర్డును పెట్టి డబల్ డోర్ ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నర్సరీల లోపల బెడ్ల హైట్ లో మరియు వాటి మధ్య దూరం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విత్తనాలు విత్తుకునే రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. నర్సరీలో లోపల గడ్డి కలుపు లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నర్సరీల లైసెన్సులు కలిగి ఉన్న రైతులు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎలు రైతులు పాల్గొన్నారు.

# కృపా ఆత్మీయుల సమావేశం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణ పాస్టర్స్ కమిటీ మీటింగ్ క్రొత్త నిభందన ప్రార్ధన మందిరం వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. బాల రాజు మందిరం రైలు కట్ట కాలనీలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు పాస్టర్ పేరువాల ఆనందరావు మాట్లాడుతూ రాజుల కొరకు, అధికారుల, కొరకు ఆత్మీయంగా ప్రార్ధన చెయ్యడమే ఫెలోషిప్ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. పాస్టర్లు అందరూ ఐక్యత కలిగి ఉండాలని, దేవుని రాజ్యంలో ఉండుటకు మనం సిద్ధపడాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న సేవకులకు ఎటువంటి సమస్య వచ్చినా కృపా ఆత్మీయుల సహవాసం ఫెలోషిప్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్య వాక్య సందేశకు దుర్గి ప్రెసిడెంట్ పాస్టర్ మాగులూరి చంద్రపాల్ మాట్లాడుతూ సేవకులు ఎలా ఉండాలి అనే అంశం పై వాక్యోపదేశం అందించారు. టౌన్ సెక్రటరీ పాస్టర్ డి.ఐజక్ పాల్ మాట్లాడుతూ తనకు తాను తగ్గించుకొనువాడు హెచ్చింప బడునని అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ రాయనూతల చంద్రయ్య, మీడియా సలహాదారుడు అల్లి అన్నా రావు, లీగల్ అడ్వైజర్ డాక్టర్ గనిపల్లి భూషణం, కారంపూడి మండలం ప్రెసిడెంట్ సుదర్శన్, రెంటచింతల ప్రెసిడెంట్ మామిడి హైజాక్,జాయింట్ సెక్రెటరీ ఆరుమూళ్ళ పేతురు,బి మేరి బాబు,ఎం విద్యాసాగర్,ఎం కన్నయ్య,శీను నాయక్,గౌరవ అధ్యక్షులు బి.యాకోబు, బి.పీటర్ పాలు, అందరూ కలిసికట్టుగా పని చేస్తూ కమిటీ సభ్యులందరూ పాల్గొని దేవుని మహిమ పరిచారు.

## మిషన్ శక్తిపై అవగాహన కార్యక్రమం : జిల్లా ఆఫీసర్ కృష్ణారెడ్డి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మిషన్ శక్తి భారతీయ న్యాయ సహిత అవగాహన కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం పిలుట్ల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్.ఎం. ఏ. సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహం జరిపించడం అన్నారు. ఆడపిల్లలు వ్యక్తిగత చట్టరీత్యా పరిశుభ్రత ,ఆరోగ్యం, ఆహారంపై శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కే కోటేశ్వరి ,బి అన్నపూర్ణ, ఐ. సి. డి.స్. అంగనవాడి కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయుని లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అవగాహన



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేట సచివాలయం పరిధిలో మహిళలకు మెటర్నటీ బెనిఫిట్స్ గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీలత అధ్యక్షతన గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఎన్నో రకాల పథకాలు అందిస్తోందని, చిన్నపిల్లల దగ్గర నుంచి సీనియర్ సిటిజన్స్ వరకు చాలా పథకాలు అమలు చేస్తుంది అన్నారు. వీటిలో మహిళల కోసం ప్రత్యేక పథకాలు ఉన్నాయని, ఈ పథకాలలో గర్భిణీ స్త్రీలకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం చాలా ముఖ్యమైనదన్నారు. లక్షల మంది గర్భిణీలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని,మొదటిగా గర్భవతి అయిన ప్రతి మహిళకు 5000 రూపాయలు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది అన్నారు. ప్రతి గర్భవతి ఆశా కార్యకర్త ద్వారా ఈ పథకానికి పేరు నమోదు చేయించుకోవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పరమేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు బి నాగమణి, ఉమాశంకరి, అరుణ, నిర్మల, జ్యోతి, సునీత, ఉమామహేశ్వరి, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ దేవస్థానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద బాబు

## భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చే పరిస్థితి తీసుకురావొద్దు






**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
మండలంలోని కోటప్పకొండ త్రికోటేశ్వరుడి ధర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే అరవింద బాబు సూచించారు. ఈ మేరకు అటవీ, పంచాయతీరాజ్, విద్యుత్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి కోటప్పకొండను పరిశీలించారు. ఈ నెల 17న జరగబోయే కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఘాట్ రోడ్డులో ఏర్పాట్లను పరిశీలిం చారు. ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షిం చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేయాలన్నారు.



# మంత్రి నారాయణను సత్కరించిన పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీను

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పి నారాయణను, యరపతినేని నిఖిల్‌ను టీడీపీ పట్టణ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు గురువారం కలిశారు. అనంతరం వారిని శాలువతో సత్కరించారు.



# ప్రశాంతంగా ఉండండి!చదవండి!!

**మనం చేసే ప్రతి పని గురించి ముందుగా ఆలోచించాలి. అదికూడా ప్రశాంతంగా. మరి ప్రశాంతంగా అంటే ప్రశాంతత కావాలి. నిజంగా ఈ రోజుల్లో ప్రశాంతత ఉందా? అసలు మనకు ప్రశాంతత కుదురుతుందా? ప్రశాంతత ఉంటేనే ఏకాగ్రత కుదురు తుంది. కుదిరితే లక్ష్యం సాధిస్తాం. చెప్పకోవటానికి సింపుల్ గానే ఉంటుంది. ఆచరణలో పాటించిన వారే ఏదయినా సాధించగలరు.**

ఇటీవల ఒకమ్మాయి నాకు ఫోన్ చేసి సర్! గ్రూప్-2 వాయిదా పడదా? ప్రశాంతత లేదు సర్, అసలు చదివింది ఎక్కడం లేదు సర్. మీరు కొద్దిగా క్లారిటీ ఇవ్వండి సర్ అని అడిగినపుడు ఆ అమ్మాయి గొంతు లోని ఆర్ద్రత, ఒక రకమయిన భయం తెలుస్తున్నాయి. నిజమే, చదవాలంటే ప్రశాంతత కావాలి. గందరగోళం అయితే ఎలా చదవగలరు?

ఒక మనిషికి ఒకేసారి పదిపనులు చెప్పినపుడు ఖచ్చితంగా ఎనిమిది పనులు మరచిపోతాడు. అన్నీ పనులు చేసుకువస్తానని చెపుతాడు. కానీ కొద్దిపనులే జరుగుతాయి. కారణం అతని మదిలో మీరు చెప్పిన పది పనులే కాకుండా ఇంకో పద్దెనిమిది పనులుంటాయి. కనుక రిజల్ట్స్ రెండు పనులు పూర్తి కావటమే జరుగుతుంది.


మనం త్వరగా ఎదుటివారికి ఇన్‌ఫ్లూయన్స్ అయిపోతాము. దీనివల్ల మనం మరిచిపోయేది మన ఒరిజినాలిటీని. ఆ ఇన్‌ఫ్లూయన్స్‌కి లోబడి ఆ గాలిలో కొట్టుకుపోయి కాలం కరిగిన మీదట గాని మనకు తత్వం బోధపడదు. అప్పుడు మనకు మిగిలేది ఏమీ ఉండదు. కనుక మనకి దేవుడిచ్చిన శక్తులు ఉన్నాయి. మన ప్రణాళిక మనకు ఉంది. మన సొంత ఆలోచన మనకు ఉంది. మన ప్రత్యేకత మనకు ఉంది. కనుక ఎప్పటికీ ఎదుటివారి ఫీలింగ్స్ మనవి కావు. మనవి మనవే. దీనిని సరిగ్గా పోటీ పరిక్షలకు అన్వయించుకోవచ్చు. ఎగ్జాంలో నిలిచి గెలిచిన విజేతలు ధారాళంగా సామాజిక మాధ్య మాలలో ఇంటర్వ్యూలు ఇస్తుంటారు. అది చదివాం, ఇది చదివాం, ఇన్ని గంటలు కష్టపడినాం, అన్ని గంటలు కష్టపడినాం అని. దీన్ని చూసిన మనం అలానే కావాలని ఎదుటివారిని చూసి వాతలు పెట్టుకోవటానికి ప్రయత్ని స్తాం. ఈలోగా ఒక రిక్రూట్‌మెంట్ పోతుంది. కనుక మీరు మీరే. మిమ్మలను ఎవరూ రీప్లేస్ చేయలేరు. ఇది గుర్తించండి.

పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మీరు మానసికంగా బలంగా లేకపోతే ఎలా? నీటిలోని కాగితపు పడవ లాగా ఎటుపడితే అటు కొట్టుకుపోతామంటే ఎలా? కుదరదు. ఈ గవర్నమెంట్ ఉద్యోగాలున్నాయి చూడండి, ఇవి సాధనకు అకుంఠిత దీక్ష అలవర్చుకోవాలి. ఊరిక ఊరి కనే కళ్ళనీళ్ళు పెట్టుకోకూడదు. ప్రయత్నం చేస్తున్నాం. కొండను దారంతో లాగడం లేదు. కొండ ఎక్కుతున్నాం, ఎక్కుతాం. ఎక్కి తీరతాం. పదమూడేళ్ళ మాలోపత్ పూర్ణ అప్పట్లో ఎవరెస్ట్ పర్వతం ఎక్కలేదా? మనమూ అంతే. పరీక్ష వాయిదా పడుతుంది అని ఎవరో పుకారు లేపుతారు. లేదు పడుతుందంట! అని మరికొందరు పుకారు లేపుతారు. ఇవన్నీ నమ్ముకుంటూ ఆలోచిస్తే ఎలా? మన చదువు ఎవరు చదవాలి? మన తల్లిదండ్రులు చదవాలా?

నేను గమనిస్తున్నాను. దాదాపుగా ఒక ఇరవై రోజుల నుండి చాలామంది సరిగ్గా ప్రిపరేషన్ చేయడం లేదు. జరిగేది జరగక మానదు. ముందు చదవండి. అది కూడా ప్రశాంతంగాను. సరే, వాయిదా పడలేదనుకోండి. అందరితో పాటు మీరూ రాస్తారు. వాయిదా పడిందను కోండి, అందరితోపాటు మీరే రాస్తారు. రెండిటి మధ్య పెద్ద తేడా ఉండదు. సబ్జక్టులో ఎవరికీ పరిపూర్ణత రాదు. పరీక్ష రేపనగా ఈ రోజు కూడా చదువుతుంటాం. మరి తృప్తి ఎక్కడిది? కనుక గ్రూప్-2 మెయిన్స్ (ఏపిపిఎస్సీ) ఒక నెలో, నెలన్నరో వాయిదా పడితే మంచిది. ఆ దిశగా మన ప్రయత్నాలు జరుగు తూనే ఉన్నాయి. అది అవుతుంది, మీరు చదవండి.

పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది సంతోషంతో చేయవలసిన పని. బాధతో, ఇబ్బందితో కాదు. సంతోషం అనే సరిహద్దులు దాటకుండా సబ్జక్టులో హద్దులు పెట్టుకొని చదవండి. నేను ఈ ఆర్టికల్ రాయడం ప్రారంభించినపుడు బయట ఎర్రటి ఎండ కాస్తుంది. ఈ ఆర్టికల్ రాస్తున్న మధ్యకి వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షం దంచి కొడుతోంది. అంటే మనం ఏది ఆశిస్తే ప్రకృతి అదే ఇస్తుంది. కొంత వెనకా ముందు జరగవచ్చు. కానీ పొందటం గ్యారెంటీ.

**గ్రూప్-2 వాయిదా పడదా? ప్రశాంతత లేదు సర్..ఇది సగటు అభ్యర్థి ఆవేదన. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మీరు మానసికంగా బలంగా లేకపోతే ఎలా? నీటిలోని కాగితపు పడవ లాగా ఎటుపడితే అటు కొట్టుకుపోతామంటే కుదరదు. పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది సంతోషంతో చేయవలసిన పని. ఈసారి ఎలాగయినా జాబ్ కొట్టి తీరాలి! అన్న ధృఢ నిశ్చయం పెట్టుకోండి. ఈ పుకార్లు షికార్లు తాత్కాలికమే వీటి మాయలో పడి కొట్టుకుపోకండి. మనం ఏది ఆశిస్తే ప్రకృతి అదే ఇస్తుంది. కొంత వెనకా ముందు జరగవచ్చు. కానీ పొందటం గ్యారెంటీ.**



ఈసారి ఎలాగయినా జాబ్ కొట్టి తీరాలి! అన్న ధృఢ నిశ్చయం పెట్టుకోండి. ఈ పుకార్లు షికార్లు కామనే అనుకోండి. తాత్కాలికమే అనుకోండి. వీటి మాయలో పడి కొట్టుకుపోకండి. మీకున్న అన్ని పనులు ఆపేసి ఇదొక్క పనే ధ్యేయంగా మీరు పరీక్షలకి ప్రిపేరవు తున్నారు. ఆలోచించండి - ప్రభుత్వ సర్వీసు వస్తే పేదలకు సేవ చేయవచ్చునే కదా! మీరు నిజాయితీగా ప్రిపేరవుతున్నారు. కనుక మీరు ప్రిపరేషన్‌ని కొనసాగించండి.

మాలిక్-ఇ-మైదాన్ (మాస్టర్ ఆఫ్ ద వార్ ఫీల్డ్) అని తళ్ళికోట యుద్ధంలో ముస్లిందక్కన్ కూటమి ఉపయో గించిన ఫిరంగి పేరు. కంచు ఫిరంగి పేరు. ఇలాంటి ఫిరంగుల దెబ్బకి 500సంవత్సరాల విజయనగరం కుప్పకూలిపోయింది. మణులు, మాణిక్యాలు, వజ్రాలు, రత్నాలు, వైఢూర్యాలు రాసులుగా పోసి అమ్మిన విజయనగర నేల స్మశానాన్ని తలపించింది. చిట్టచివరి అతిపెద్ద హిందూ రాజ్యం విజయనగరం పతనం అయింది. ఇది ఇపుడు ఎందుకు చెపుతు న్నానంటే 'విజయనగర రాజులు తళ్ళికోట యుద్ధంలో ఓడిపోవటా నికి ప్రధాన కారణం ఏమిటని అడిగారు. ఆన్సర్ వచ్చి బహ్మనీల ఫిరంగి దళం అని ఆన్సర్ చేయాలి. కొంత మంది అంటారు అళియ రామ రాయలి అత్యుత్సాహం, మితిమీరిన ఆత్మవిశ్వాసం, అహంకారం, ప్రశాంతత లేని మనస్తత్వం అని. ఇది కూడా నిజం. విజయనగరం అనే మహా సామ్రాజ్యం చిందరవందర మనస్తత్వం కలిగిన ఒక ముసలి మనిషి 80 సంవత్సరాల అళియరాయలు వల్ల పతనం కావల్సి వచ్చింది. సదాశివరాయలి వద్ద మంత్రిగా చేరిన కృష్ణదేవరాయలి అల్లుడు అళియరాయ రాయలు చేసిన ప్రశాంతత లేని పనుల వల్ల విజయనగర విధ్వంసం జరిగింది.

తాను ఖాళీగా ఉన్నపుడల్లా బహుమనీ రాజ్యాల్లో చొరబడటం వారికి చెందిన బంగారు నాణేలు కరిగించడం, వాళ్ళ ఐదుగురి మధ్య (బీజాపూర్, బీదర్, అహ్మాద్‌నగర్, గోల్కొండ, బీహార్) చిచ్చు పెట్టడం, చలిమంటలు కాచుకోవడం ఇదీ అతని వరస. చివరకు ఐదుగురు ఒకటయి విజయనగరాన్ని పతనం చేసారు. హంపి విధ్వంసం మూడు నెలలు సాగిందట. మిగతా ఆరు నెలలు విజయనగరమంతటా ధ్వంస రచన జరిగింది. చనిపోయిన వారి శవాలను పీక్కుతినటానికి ఆకాశంలో రాబందులు ఆర్నెల్లు కనిపించాయట. చూసారా, ప్రశాంతత లేని ఒక వ్యక్తి వల్ల ఒక రాజ్యమే కూలి పోయింది. మరి పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్న మనం ఎంత ప్రశాంతంగా ఉండాలి.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# సమష్టి భాగస్వామ్యంతో..

## జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దాం

**జాతీయ రహదారుల పెండింగ్ పనుల సత్వర పూర్తికి కృషిచేయాలి**

**దయేరియాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు.**

**తండాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూలై 11, మేజర్ న్యూస్:** అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి భాగస్వామ్యంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దామని, సరైన ప్రణాళికలతో నిధుల సక్రమ వినియోగంతో మంచి ఫలితాలు వస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురువారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా, జీజీహెచ్ కార్యకలాపాలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్ఏఐకు సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులు, డీపీఆర్, సర్వీసు రహదారులు, విస్తరణ పనుల పూర్తికి ఎదురవుతున్న సమస్యలు తదితరాలపై చర్చించారు. అదే విధంగా జిల్లాలో దయేరియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళికాయుతంగా తీసుకుంటున్న చర్యలు, ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రం సేవలుబీ జల జీవన్ మిషన్ పనులు, పైపులైన్ల మరమ్మతులు, ఓహెచ్ఎస్ఆర్‌ల స్థితిగతులు తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ బైపాస్ పనుల సత్వర పూర్తికి అవరోధంగా ఉన్న హై టెన్షన్ లైన్ల మార్పు పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, పరిహారం చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. నగర ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వీలుగా ఎన్‌హెచ్-16లో మహానాడు రోడ్డు నుండి నిడమనూరు వరకు మెగా ఫ్లైఓవర్‌కు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనపై దృష్టిసారించాలన్నారు. ఎ.కొండూరు ప్రాంత ప్రజలకు కిడ్నీ సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా తాగునీటి వ్యవస్థల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని.. ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. సేవలు అవసరమైన వారిని గుర్తించి.. పూర్తిస్థాయిలో సేవలందించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులపై సమీక్షించారు. తాగునీటి సరఫరా పనులకు సంబంధించి డీపీఆర్‌లు కూడా తయారు చేయాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీల్యాడ్స్, సీఎస్ఆర్ నిధుల వినియోగంతో తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థల మెరుగుతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. పాడైన పైపులైన్లు, ఓహెచ్ఎస్ఆర్‌ల తక్షణ మరమ్మతుల పనులకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో దృష్టికి వచ్చిన అంశాల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, ఎన్‌హెచ్ఏఐ పీడీ పార్వతీశం, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ డీవీ రమణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## 'లైఫ్ కంటిన్యుటీ' ఆప్షన్ అందుబాటులోకి తెచ్చిన ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్

**విజయవాడ మేజర్ న్యూస్ :** అత్యధికంగా అమ్ముడవుతున్న ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్ పాలసీలో 'లైఫ్ కంటిన్యుటీ' ఆప్షన్‌ను ఆఫర్ చేస్తోంది. క్లెయిమ్ మొత్తాన్ని పాలసీదారు కుటుంబం నెలవారీ ఆదాయం రూపంలో పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఒక్కసారిగా పెద్ద మొత్తం వస్తే దాన్ని ఎలా నిర్వహించుకోవాలనేది అంతగా తెలియని కుటుంబాల కోసం ఇది ఉపయోగకరంగా ఉంటుంది. క్రిటికల్ ఇల్‌నెస్ అనేది తప్పకుండా తీసుకోతగిన మరో విలువైన యాడ్ ఆన్ బెనిఫిట్ కాగలదు. అదనంగా నామమాత్రపు ప్రీమియంతో ఐప్రొటెక్ట్ స్మార్ట్ అనేది క్రిటికల్ ఇల్‌నెస్ ప్రయోజనాలను కల్పిస్తుంది. క్యాన్సర్, కిడ్నీలు దెబ్బతినడం, ల్యుకేమియా, పార్కిన్సన్స్ మొదలైన 34 రకాల సమస్యలకు ఇది కవరేజీ ఇస్తుంది. రుగ్మత నిర్ధారణ అయినంతనే క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్ కింద క్లెయిమ్ మొత్తం చెల్లించబడుతుంది. దీనితో వైద్య చికిత్సకు అవసరమయ్యే నిధులు సత్వరం అందుబాటులో ఉండగలవు.

## అత్యున్నత గౌరవాన్ని పొందిన కీర్తిలాల్స్



**విజయవాడ మేజర్ న్యూస్ :** సాటిలేని హస్తకళా నైపుణ్యానికి, కాలాతీత శోభకీ మారుపేరుగా నిలిచే కీర్తిలాల్స్, జైపూర్ లో జరిగిన జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్స్ (జెఇఎ) 2024లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులని గెలుచుకుంది. ఈ బ్రాండ్ అక్కడ "జెమ్?ఫీల్డ్స్ కలర్ స్టోన్ బ్రైడల్ జ్యువెలరీ", ఇంకా "డైమండ్ బెంగిల్ / బ్రేస్లెట్" అవార్డులని అందుకుంది. ఈ సందర్భంగా కీర్తి లాల్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ బ్రాండ్ కు ఆభరణాల రూపకల్పనలో నవీకరణ, సృజనాత్మకత, శ్రేష్ఠతపట్ల వున్న నిబద్ధతకూగాను ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయన్నారు. కీర్తిలాల్స్ సాధించిన ఈ విజయం, సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయికతో విశిష్టమైన ఆభరణాలని రూపుదిద్దడంలో ప్రత్యేకతని ఎత్తి చూపుతుందన్నారు. మనసుని దోచుకునే శ్రేష్ఠమైన నగల్ని రూపుదిద్దడానికి సాంప్రదాయ హస్తకళానైపుణ్యాన్ని, సమకాలీన డిజైన్లతో మేళవించి కీర్తిలాల్స్ ఎప్పుడూ పరిశ్రమలో సరికొత్త ప్రమాణాల్ని నెలకొల్పడాన్ని కొనసాగిస్తూనే వుందన్నారు. సున్నితమైన, అతిచక్కటి ఆభరణాల విషయంలో తన సారథ్యస్థానాన్ని మరోసారి దృఢపరుచుకుంటూ పరిశ్రమ సారథిగా కీర్తిలాల్స్ తన స్థానాన్ని పదిలపరుచుకుందని తెలిపారు.

## అధునాతన పడ్లింగ్ సొల్యూషన్లతో రైతులకు సాధికారత కల్పిస్తున్న స్వరాజ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో ప్రత్యేకంగా మాగాణి నేలల్లో సాగులో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మహీంద్రా గ్రూప్ లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ సమగ్రమైన పడ్లింగ్ సొల్యూషన్స్‌ను అందిస్తోంది. స్వరాజ్ 843 ఎక్స్ఎం, 742 ఎక్స్, 744 ఎఫ్ఈఈ, స్వరాజ్ 855 ఎస్ఈ అనే స్వరాజ్ మోడల్స్‌లో అధునాతన ఫీచర్లు పొందుపర్చబడ్డాయి. స్వరాజ్ ట్రాక్టర్లు 4-వీల్ డ్రైవ్ ఆప్షన్లో లభిస్తాయి. తడి, బురద నేలల్లో కూడా ఇవి అత్యుత్తమ కర్షణ సామర్థ్యాన్ని అందిస్తాయి. పనులు నిరాటంకంగా సాగేందుకు, జారి పడే సమస్యలు తలెత్తకుండా ఇవి సమర్థంగా పని చేస్తాయి. ఈ ట్రాక్టర్లలో 12 ఫార్వర్డ్, 3 రివర్స్ గేర్లతో విస్తృతమైన స్పీడ్ శ్రేణి ఉంటుంది. గరిష్ట పడ్లింగ్ వేగాలను అందించేందుకు, సమర్థమంతమైన, ప్రభావవంతమైన పడ్లింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సౌత్ స్పీడ్ వేరియంట్‌ను స్వరాజ్ అందిస్తోంది. వినూత్నమైన 1-ఆర్ గేర్ సెటప్‌ను ఫార్వర్డ్ గేర్‌కు ఎదురుగా ఉంచడం వల్ల ఫార్వర్డ్, రివర్స్ గేర్లను మార్చడం వేగంగా, సులభతరంగా ఉంటుంది.



## ప్రమాద బాధితుని కాపు సంక్షేమ సంఘం రూ.10వేలు ఆర్థిక సాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న బండ్రెడ్డి బసవరావు (తాత)కు శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం సమకూర్చిన పది వేల రూపాయల నగదు ఎంఎల్‌సి తనయుడు,యువ నాయకులు మండలి వెంకట్రామ్ (రాజా) గురువారం అందజేశారు. నాగాయలంక మండలంలోని టి.కొత్తపాలెం గ్రామానికి చెందిన బండ్రెడ్డి బస్వారావు కుటుంబాన్ని పరామర్శించిన మండలి ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బండ్రెడ్డి బాపిరెడ్డి, మెండు చంటి, జనసేన నాయకులు బండ్రెడ్డి హరి, కాపు సంఘ నేతలు బోగాది చిన్నారి, తోట శ్రీను, మురహరితో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుల నుంచి మా స్థలానికి విముక్తి

### ఎన్డీఏ ప్రభుత్వానికి స్థల యజమాని వెంకటేశ్వర రెడ్డి కృతజ్ఞతలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక భవానిపురం శివాలయం సెంటర్ వద్ద ఉన్న తమ స్థలాన్ని ఆక్రమణ దారుల నుండి కాపాడుకునేందుకు వీలు కల్పించిన రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి స్థల యజమాని సామల వెంకటేశ్వర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సాయంత్రం 42వ డివిజన్ శివాలయం సెంటర్లోని తన స్థలం వద్ద మీడి యాతో ఆయన మాట్లాడారు. తాము గతంలో స్థానిక 42 డివిజన్ కార్పొరేటర్ పి. చైతన్య రెడ్డి మామ సుబ్బారెడ్డి లతో కలిసి ఆ ప్రాంతంలో దాదాపు 240 గజాల స్థలాన్ని ముగ్గురం కలిసి కొనుగోలు చేయడం జరిగిందని, ఆ స్థలంలో షాపులు నిర్మించడం జరిగిందని వివరించారు. అయితే తన వాటాకు రావలసిన అద్దెలను ఏనాడు సుబ్బారెడ్డి తనకు ఇవ్వలేదని, పైపెచ్చు ఆ స్థలాన్ని తమకే అమ్మాలని పలుమార్లు బెదిరించాడని చెప్పారు. ఈ విషయమై తాను భవానిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా నాటి వైసిపి ప్రభుత్వ హయాంలో తనకు ఏ మాత్రం న్యాయం జరగలేదని వెంకటేశ్వరరెడ్డి వివరించారు. అలాగే తనపై ఎదురు కేసులు కూడా పెట్టారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తన స్థలం తనకు దక్కిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన వాటా స్థలాన్ని తాను తీసుకున్నానని, అయితే తనకు రావలసిన షాపులు అద్దెలు మాత్రం ఇంతవ రకు సుబ్బారెడ్డి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి కూడా పాల్గొని తమ స్థలం తమకు దక్కినందుకు చంద్రబాబు ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## శాంసంగ్ నుంచి గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్6

**విజయవాడ, జులై 11, మేజర్ న్యూస్:** ప్యారిస్‌లో జరిగిన గెలాక్సీ అన్‌ప్యాక్డ్ కార్యక్రమంలో గెలాక్సీ బడ్స్3, గెలాక్సీ బడ్స్3 ప్రోతో పాటు తమ సరికొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్6ని విడుదల చేస్తున్నట్లు శాంసంగ్ వెల్లడించింది. కొత్త గెలాక్సీ జెడ్ సిరీస్ పరిచయంతో, శాంసంగ్ తమ అత్యంత వైవిధ్యమైన, అనువైన ఫారమ్ ఫ్యాక్టర్‌ని ఉపయోగించడం ద్వారా వినూత్నమైన మొబైల్ అనుభవాలను అందించటం ద్వారా గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని తెరుస్తోంది. గెలాక్సీ ఏఐ కమ్యూనికేషన్, ఉత్పాదకత, సృజనాత్మకత యొక్క కొత్త శకాన్ని వేగవంతం చేయడానికి శక్తివంతమైన, తెలివైన, మన్నికైన ఫోల్డబుల్ అనుభవాన్ని ఉపయోగిస్తుంది.

## జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



**విజయవాడ, జులై 11, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, జర్నలిస్టుల సమస్యలపై తనకు అవగాహన ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. జర్నలిస్టుల పలు సమస్యలపై గురువారం ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీ ఎం పి ఏ) రాష్ట్ర నాయకులు మంత్రి పార్థ సారథిని కలిశారు. జర్నలిస్టుల బీమా పాలసీ, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ, పెన్షన్ పథకం అమలు, ఇళ్ల స్థలాల జీవో మార్పు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ నేతృత్వంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టిందని, జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరావు, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, నాయకులు కోట రాజా, పుట్టి కృష్ణ ప్రసాద్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, జూలై 11, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి టౌన్ ఫీడర్ ఈ రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు, ఐటిఐ కాలేజ్ రోడ్డు, శేష సాయి గార్డెన్, బిబి గూడెం రోడ్డు, బిబి గూడెం, చిక్కవరం, గోపారపు గూడెం, స్లేట్ స్కూల్ ఏరియా, గొల్లనపల్లి, చిక్కవరం బ్రహ్మ లింగస్వామి గుడి ఆయా ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**సుహృద్భావంతో కలిసి పని చేద్దాం**

**రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుదాం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చరల్, మార్కెటింగ్, కోపరేటివ్ శాఖా మంత్రి కె.అచ్చంనాయుడు**

**విజయవాడ బ్యూరో, జులై 11, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వ పరిపాలనా విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు, ఇతర ప్రభుత్వ రంగ శాఖల ఉద్యోగులకు నిర్ణీత సమయంలో జీతాలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుసరించిన పరిపాలన విధానాలే కారణమని రాష్ట్ర అగ్రికల్చరల్, మార్కెటింగ్ కోపరేటివ్ శాఖా మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు. రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం చౌదరి, ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షులు ఏ. విద్యాసాగర్ లు ఏపీఐఐసీ కాలనీలోని మార్క్ఫెడ్ కార్యాలయంలో గురువారం మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చం నాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అపారమైన ఆదరాభిమానాలు ఉన్నాయ న్నారు. గడచిన ఐదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో మానసిక ఒత్తిడిని, అవమానాలను భరించి ప్రస్తుత ప్రభుత్వానికి అండగా నిలవడం ముదావహం అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ప్రభుత్వ ఖజానాలో ఒక్క రూపాయి కూడా నిల్వ లేనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న పరిపాలనకు ఉద్యోగులు కూడా తమ సహకారాన్ని అందించడం రాష్ట్ర అభివృద్ధికి శుభ పరిణామం అని చెప్పారు. గతంలో ముఖ్యంగా మంత్రి పదవిలో ఉన్న కాలంలో సైతం ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కడా లోటు లేకుండా వారి ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాల అమలు విషయంలో ఖచ్చితమైన నిర్ణయాలతో ఉద్యోగులను సంతృప్తి పరిచిన ఎన్నో సందర్భాలను ఉద్యోగులందరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రభుత్వంలో ఎంతో కీలకమని ముఖ్యమంత్రి పలు సందర్భాలలో చెప్పారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధ్వాన పరిస్థితులను చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు గతంలో తమ సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేని దౌర్భాగ్య పరిస్థితులు ఇకముందు ఉండవన్నారు. ప్రభుత్వంలోని ప్రతి మంత్రి ఉద్యోగుల సమస్యలను వినడంతో పాటు ప్రతి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. అంతిమంగా రాష్ట్ర పురోభివృద్ధి లక్ష్యంగా ఉద్యోగులు, ప్రభుత్వం సుహృద్భావ వాతావరణంలో కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయా శాఖలలో విచారణ కొనసాగుతోందని, రాష్ట్రానికి నష్టం కలిగించిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. చిత్తశుద్ధితో ఉద్యోగుల పట్ల ఎంతో అభిమానం కలిగిన ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో ఉన్నందుకు మనందరం గర్వించాల్సిన సందర్భంగా మంత్రి అన్నారు.

ఎన్నికల హామీలో భాగంగా ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రికి మనం అవకాశం ఉన్నంత మేరకు సహకరించి రానున్న 5 ఏళ్లలో అత్యంత వేగవంతమైన అభివృద్ధి సాధించేందుకు పునరంకితం కావాలని మంత్రి అచ్చం నాయుడు ఉద్యోగులకు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో ఎన్జీవో సంఘ రాష్ట్ర నాయకులు రంజిత్ నాయుడు, శివప్రసాద్, మహిళా విభాగం నాయకులు నిర్మల కుమారి, శాంతి, అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు వేణుమాధవ్, సాయి కుమార్, పశుసంవర్ధక శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు సేవా నాయక్, రామకృష్ణ, గ్రామ సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు జానీ పాషా తదితరులతో సహా వివిధ విభాగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**చివరి ఆయికట్టువరకు పుష్కలంగా రైతులకు సాగునీరు అందిస్తాం**

**శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య**



**కంచికచర్ల జూలై 11 మేజర్ న్యూస్ :** రైతన్నల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు,గని ఆత్కూరు పంపింగ్ స్కీములను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రైతులు సాగు చేసుకునేందుకు పంటలకు పుష్కలంగా నీరు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతన్నలకు ఎల్లవేళలా అండగా ఉండటమే కాక వారి శ్రేయస్సు, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుం దన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, కోగంటి విష్ణు, గోగుల గుంట రామకృష్ణ, మోరకొండ ఏడుకొండలు, గుత్తా రత్నం,గని ఆత్కూరు సర్పంచ్ షేక్ ఇబ్రహీం, ఎంపీ టీసీ సభ్యులు వెంపరాల వెంకటేశ్వరావు, స్కీం అధ్యక్షు ఉపాధ్యక్షులు కోపూరి చంద్రశేఖర్,వెంపరాల అచ్చయ్య, ఉపాధ్యక్షులు గోగులగుంట రవి కుమార్, నాగర్జున, రావుభాస్కర్‌రావు,గుదేనరేష్, మందడపు వాసు, వెలగలేటి శ్రీనివా సరావు, బోడియ్య, టిడిపి కార్యకర్తలు నాయకులతో పాటుపెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకట్రావు



**గన్నవరం, జూలై 11, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధితో పాటు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నిత్యాసర సరుకుల ధరలను నియంత్రిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన కందిపప్పు, బియ్యం అందించేందుకు ప్రత్యేక కౌంటర్ ను గురువారం ఉదయం గన్నవరం రైతు బజార్లో ఆయన ప్రారంభించి ప్రజలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిత్యావసరధరలు అదుపులో ఉండేవని, గత ప్రభుత్వ హయాంలో అన్ని ధరలతో పాటు నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్నంటాయన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఉల్లిపాయ, టమోటా ధరలు గణనీయంగా పెరిగినపుడు రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే ఉల్లిపాయలు, టమోటా అందించి వినియోగదారులకు ఉశమనం కలిగించిన సంగతి గుర్తు చేశారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో బియ్యం కందిపప్పు ధరలు ఎక్కువగా ఉండటంతో వినియోగదారులకు నాణ్యమైన సరుకును తక్కువ ధరకు అందించాలని ఉద్దేశంతో తమ ప్రభుత్వం మిల్లర్లతో మాట్లాడి పౌరసరఫరాలశాఖ ద్వారా కేజీ రూ.55.85 ఉన్న బియ్యాన్ని రూ.49లకు, కందిపప్పు బహిరంగ మార్కెట్లో కేజీ రూ.181 ఉండగా రూ.160 లకే రైతు బజార్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నామన్నారు.

ఇదే రీతిగా బహిరంగ మార్కెట్లో ధరలు పెరిగిన ప్రతిసారి తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి వినియోగదారులకు తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు అందించి ఉపశమనం కలిగించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక ధరలు ఆకాశాన్నిండటంతో ఉన్న నిర్మాణరంగం కుదేలైందని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే ఇసుకను ఉచితంగా ఇవ్వటం వల్ల అటు లబ్దిదారులకు మేలు కలగటంతోపాటు నిర్మాణరంగం పై ఆధారపడిన కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండిటికీ ప్రాధాన్యతనిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నిత్యావసర ధరలు తగ్గించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ కు ఈ సందర్భంగా వెంకట్రవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, కోటగిరి వరప్రసాద్, దయాల రాజేశ్వరరావు, జాస్తి వెంకటేశ్వరరావు, ఫణి, పొట్లూరి ప్రసాద్, మద్దినేని వెంకటేశ్వరరావు, పడమట రంగారావు తదితర నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణ రక్షణ పొందండి



**నందిగామ, జులై 11, మేజర్ న్యూస్:** పట్టణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నుంద్రు విద్యాసాగర్ అధ్యక్షతన పట్టణంలోని కమ్మ కళ్యాణమండపంలో హెల్మెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్, పట్టణ సిఐ హనీష్ పాల్గొన్నారు. సివిల్ జడ్జ్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ను ఉపయోగించాలని, విధిగా 18 సంవత్సరాలు దాటిన వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, బండికి సంబంధించిన సి బుక్ ఇన్సూరెన్స్ ఉండాలని సూచనలు చేశారు. పట్టణ సీఐ హనీష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు కనీస అవగాహన ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నుండి ప్రాణాన్ని రక్షించుకొనుటకు హెల్మెట్ ఏవిధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించండి ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణ పొందండి మీ పై ఆధారపడ్డ మీ కుటుంబానికి అండగా నిలవండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్, సీఐ హనీష్, బార్ అధ్యక్షులు విద్యాసాగర్, ఎస్సై పండు దొర, ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సుందర్, సుధీర్ న్యాయవాది ఎక్కిరాల, రవికుమార్, కొమ్మినేని మల్లేశ్వరరావు, సీనియర్ విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం



### మోటార్ వాహనాల చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**గన్నవరం, జూలై 11, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎస్పీ నయం అధాన్స్ అస్మి ఐపీఎస్, గన్నవరం డిఎస్పి జయ సూర్య ఆదేశాలపై గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్ది రాజు ఆధ్వర్యంలో కేసరపల్లి గ్రామ పరిధి లో గల వేములపల్లి కోదండ రామయ్య కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను మేరకు హెల్మెట్ ధరించటంపై అవగాహన కార్యక్రమాన్ని గన్నవరం ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ ఐ కేశవ రావు, వికెఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు హెల్మెట్ యొక్క ఉపయోగాలు, హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే కలిగే అనర్థాల గురించి విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు వాహనాన్ని నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను దృష్టిలో పెట్టుకొని వాహనాన్ని నడపాలని, భద్రత మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండాలన్నారు.

1 రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తనిఖీలు ముమ్మరం చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ యొక్క ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేస్తూ ముందుగా ప్రజలకు అవగాహనను కల్పిస్తున్నారు. తథనంతరం హెల్మెట్ ధరించన టువంటి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ద్విచక్ర వాహనా న్ని నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వారిని చట్టాన్ని ఉల్లంఘించిన వారిగా పరిగణించి, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



### పెద్ద ఆవుటపల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

**గన్నవరం (ఉంగుటూరు), జూలై 11, మేజర్ న్యూస్ :** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా తేలప్రోలు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ టి.లక్ష్మి సౌజన్య ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఆవుటపల్లి బ్రదర్ జోసెఫ్ తంబి ఆశ్రమం లో వృద్ధులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 70 మందికి పరీక్షలు చేసి వివిధ వ్యాధులకు ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో అర్ ఏ అర్ ఐ విజయవాడ నుంచి వచ్చిన డాక్టర్ కె నిశాంత్ పాల్గొని. ఆయుర్వేద జీవన విధానం యొక్క ప్రాముఖ్యత తెలుపుతూ ప్రజలు ఈ వైద్య విధానాన్ని అవలంబించి, సుఖమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తేలప్రోలు ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది బి, భాస్కరరావు, విజయలక్ష్మి, విజయ్ కుమార్ పాల్గొన్నారు

### గుడిలో మొక్కులు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు



**కంచికచర్ల, జూలై 11, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంటు సభ్యులుగా కేశినేని శివనాథ్ (చిన్ని) అత్యధిక మెజారిటీతో గెలిచి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరచిన సందర్భంగా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో వాకాటి వరలక్ష్మి, బెల్లంకొండ కోటయ్య వీరు ఇరువురు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, పార్టీ శ్రేణుల సమక్షంలో వెంకటేశ్వర స్వామి గుడిలో పూజల నిర్వహించారు అనంతరం 101 కొబ్బరి కాయను కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, మండల నాయకులు కోగంటి బాబు, గ్రామ నాయకులు మందడపు రామకృష్ణ, బొక్క దేవానందం, బుడిపూడి వెంకటేశ్వరరావు, కంతమనేని రామ్మోహన్రావు, నరేంద్ర, బాల భద్రారెడ్డి, వాకాటి చెంచయ్య, మార్కపూడి డేవిడ్, పెండెం భాను, బొక్క శ్రీకాంత్, బొక్క రమేష్, కోట పాపయ్య, మార్కపూడి శ్రీనివాసరావు, కూటమి నాయకులు జనసేన యూవజన నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

### ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

## ప్రపంచ జనాభా దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, జూలై 11, మేజర్ న్యూస్ :** నిమ్రా ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ జనాభా పెరుగుదల, ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వం, పేదరికం నిర్మూలన వంటి అంశాలపై డాక్టర్ అబ్దుల్ బాజీ సెమినార్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జనార్దన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, రవికుమార్ ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# బియ్యం అక్రమ రవాణాను ప్రభుత్వం ప్రోత్సహించదు



**ఎమ్మెల్యే మండలి ప్రభుత్వ విధానాలు మారాయన్న సంగతి అధికారులు గుర్తించాలి**

**సక్రమంగా పనిచేసే అధికారులను సన్మానిస్తా**

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** బియ్యం అక్రమ రవాణాను ఈ ప్రభుత్వం ప్రోత్సహించే ప్రసక్తి ఉండదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో చల్లపల్లి రైతుబజార్లో తగ్గింపు ధరలపై బియ్యం, కందిపప్పు విక్రయాలను గురువారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పౌరసరఫరాల శాఖను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఐదేళ్లుగా పౌరసరఫరాలశాఖ ఎలా పనిచేసిందో, సన్నబియ్యం ఇస్తామని ఆతర్వాత మంత్రులు ఎలా మాట్లాడారో ప్రజలందరూ చూశారన్నారు. ప్రభుత్వం మారింది, ప్రభుత్వ విధానాలు మారాయన్న సంగతి అధికారులు గుర్తెరగాలని హితవు పలికారు. పరిపాలన పారదర్శకంగా ఉండాలనీ, సక్రమంగా పని చేసే అధికారులను సన్మానిస్తానని బుద్ధప్రసాద్ తెలిపారు. అక్రమ చర్యలు, కార్యకలాపాలు ఏరూపాన ఉన్నా అరికట్టితీరాలని స్పష్టంచేశారు. నియోజకవర్గానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, పీడీఎస్ డీటీ నరసింహారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు, డీటీ కుమార్, ఆర్‌ఎ ఘంటసాల కృష్ణ మోహన్, జనసేన నేత తోట కనకదుర్గ, రైతుబజారు ఈవో బలిచక్రవర్తిలతో పాటు టీడీపీ, జనసేన నేతలు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

### జిల్లాలోని 100 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా

# పోషకాహార పెరటి తోటలను పెంచాలి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని 100 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా పోషకాహార పెరటి తోటలను పెంచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నగరంలోని సన్ స్టార్ పాఠశాలలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం జిల్లా విద్యాశాఖ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వ



ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 100 పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పోషకాహార పెరటి తోటల పెంపక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాను రాను కాలుష్యం ఎక్కువ అవుతుందని, క్రిమిసంహారక మందులు వాడకము ఎక్కువ అవుతుందని, పండించే రైతుకు ఖర్చు ఎక్కువై ఆదాయం తగ్గిపోతుందని, ఇటు వినియోగదారులు డబ్బు పెట్టిన ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. భూమికి కాంప్లెక్స్ ఎరువులు క్రిమిసంహారక మందులు వేయడం వలన రాను రాను భూమి సామర్థ్యం కోల్పోతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహారాష్ట్రలో సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ ఉద్దేశంతోనే ప్రకృతి వ్యవసాయంపై చిన్నతనం నుండి పిల్లలకు తెలియజేయాలనే సత్సంకల్పంతో పాఠశాల స్థాయి నుండి పెరటి తోటల పెంపక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు స్వగ్రామాలకు వెళ్లినప్పుడు వారి ద్వారా నిదానంగా గ్రామాల్లో మార్పు రావడం జరుగుతుందన్నారు. తొలి దశలో రైతు సాధికార సంస్థలు ఎక్కడ ఉన్నాయో అక్కడ ఉన్న పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు విత్తన శుద్ధి, ఘన, ద్రవ, బీజామృతాలు అంటే ఏమిటి వాటి వలన మొక్కలు ఎంత బాగా పెరుగుతాయి అనే విషయం పైన వారికి అవగాహన కలిగించాలన్నారు. ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు పి.ఈ.టిలు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఒక బృందంగా పనిచేసి ప్రతి స్థాయిలోనూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పాఠశాలలో ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులను మినహాయించి మిగిలిన విద్యార్థులకు ఈ కార్యక్రమం పైన సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. తద్వారా మాతృభూమికి గౌరవ వందనం చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని బరువుగా భావించక, ఇదొక మంచి అవకాశంగా, బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వ్యవసాయ శాఖ ఏడి పార్థసారథి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మోపిదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి తాను ప్రకృతి వ్యవసాయం ద్వారా పాఠశాలలో పెరటి తోటలను పెంచుతున్నట్లు జిల్లా కలెక్టర్కు వివరించడంతో జిల్లా కలెక్టర్ ఆమెను అభినందిస్తూ ఆమె అనుభవాలను అందరికీ తెలియజేయాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం సన్ స్టార్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థులు వై. అభినవ్, ప్రీతం గణితంలోనూ, క్యూబ్స్ లోనూ ప్రతిభ కనబరచడంతో జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి తహేరా సుల్తానా, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్, జిల్లా సైన్స్ అధికారి మొహమ్మద్ జాకీర్ అహ్మద్, కేవికే కోఆర్డినేటర్ శ్రీలత, సన్ స్టార్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీరామ్, ప్రధానోపాధ్యాయులు రవికాంత్, పలువురు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.



## తెలుగు నాడు ఉపాధ్యాయ జిల్లా కార్యవర్గం

**నందిగామ, జులై 11, మేజర్ న్యూస్ :** జిల్లా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఏర్పాటు చేశారు. బుధవారం జక్కంపూడి లో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతేపల్లి దాసు పాల్గొని పలు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా కుక్కలు నెహ్రూ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ నరసింహమూర్తి, ఆర్థిక కార్యదర్శి హేమలత తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## అంగన్‌వాడీ, పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ, పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్‌లు పంపిణీ చేశారు. అవనిగడ్డ సివారు కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు గురువారం కీ.శ్రే యలవర్తి నాగమునేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు జగదీష్ మాస్టార్ కుటుంబ సభ్యులతో కలిసి 40 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, సహ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బాలసౌరికు ఐసీఈయు నాయకులు వినతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** లైఫ్ ఇన్సూరెన్సు ప్రీమయం, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం పై జి.ఎస్.టి పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి కి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. సుధాకర్,జి.కిషోర్ కుమార్,టి. చంద్రపాల్, రాజశేఖర్, స్వామినాథ్, రత్నారావు, వాసు పాల్గొన్నారు.

## హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన హరిప్రసాద్‌కు బండి రామకృష్ణ అభినందనలు తెలిపారు. గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జనసేన పార్టీ శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన పిడుగు హరిప్రసాద్ ను కలిసి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అభినందనలు తెలిపారు. అనంతరం ఇరువురు నాయకులు రాష్ట్ర రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి, యూత్‌అధ్యక్షులు. కూనపురెడ్డి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కంచర్లపల్లి రవి, వడ్డీ హరిసాయి, మండెల్లి మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువల ప్రక్షాళన లేనట్టేనా..?

**వ్యర్థాలు, మురుగుతో కూడిన నీరే తాగునీరా..!**

**దివిసీమకు శుద్ధ జలం అందదా ?**

**మరో రెండు రోజులలో దిగువకు సాగు, తాగు నీరు**



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గడిచిన ప్రభుత్వంలో పంట, మురుగు కాలువల అభివృద్ధికి ఏ మాత్రం నాటి ప్రజా ప్రతినిధులు ఆశక్తి చూపలేదు. మరో రెండు రోజులలో దిగువకు సాగు, తాగు నీరు రానున్నట్లు అధికారులు సూచించారు. అధికారులు సూచనలు అయితే చేశారు కానీ పంట కాలువల అభివృద్ధి వైపు మాత్రం ఆశక్తి చూపడం లేదు. నూతన ప్రభుత్వం అయినా పంట కాలువల అభివృద్ధి జరుగుతుంది అంటే ఆ ఆశలు కూడా అడియాశాలుగానే మిగిలాయి. కృష్ణా బ్యారేజి నుండి దిగువకు సాగు, తాగు నీటిని బుధవారం ఇరిగేషన్ మంత్రి అధికారులతో కలిసి విడుదల చేశారు. అవనిగడ్డ దిగువన నాగాయలంక, కోడూరు మండలాలలోని ప్రజలకు పంట కాలువల ద్వారా వచ్చే నీరే తాగు నీరు. పంట కాలువలు ప్లాస్టిక్, పలు వ్యర్థాలతో నిండిపోయి ఉన్నప్పటికి ఏ ఊరి పంచాయితీ ఆద్వర్యంలో ఆ గ్రామ పంట కాలువలను అభివృద్ధి చేసుకోవాల్సి ఉండగా జిల్లా స్థాయి అధికారులు సైతం పంచాయితీ అధికారులకు ఆదేశాలు జారీ చేయక పోవడంతో పంట కాలువలలో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు తిష్ఠ వేశాయి. కాలువల ద్వారా నీరు వచ్చిన మొదటి రోజునే ఈ వ్యర్థాలన్నీ దిగువకు కొట్టుకుపోవడం దిగువన ప్లాస్టిక్ భూతం పెద్దగా ఏర్పడి ఆ ప్రాంత ప్రజలను భయబ్రాంతులకు సైతం గురి చేస్తుంది. ఈ ప్లాస్టిక్ భూతం ఒక రకంగా కాకుండా పలు రకాలుగా ప్రజలపై, మత్స్య పరిశ్రమపై దండయాత్ర చేస్తుంది. ప్లాస్టిక్ పాలిథిన్ కవర్ల వ్యర్థాల వల్ల ప్రతి సంవత్సరం సముద్రపు



జీవరాశులు లక్షల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. ఈ పాలిథిన్ కవర్లు ఇదే విధంగా కొనసాగితే 2050 నాటికి నీరు కూడా దొరకని పరిస్థితులు ఏర్పడతాయి. ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో చర్మ వ్యాధులు, హార్మోన్‌ల అసమతుల్యత, వినికిడి సమస్య, దృష్టి లోపాలు వంటివి ఏర్పాడతాయి. వీటితో పాటు పీల్చే గాలి, త్రాగే నీరు, తినే పదార్ధం కూడా కలుషితం అవుతున్నాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు సరిగా పారక, మురుగు డ్రైయిన్‌లు సైతం పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ పాలిథిన్ కవర్లు సముద్రంపై తెట్ట కట్టడం వల్ల జీవరాశులకు గాలి అందక చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు కాల్చడంతో దాని నుండి వెలువడే డయాక్సిన్ అనే విష పదార్ధాలు గాలిలో కలుస్తాయి. ఈ గాలిని పీల్చడం వల్ల పలు రకాల జబ్బుల భారీన ప్రజలు పడుతున్నారు. అటువంటి వ్యర్థాలను పంట కాలువల్లో విసిరి వేయడం వల్ల ఆ వ్యర్థాలను తోచుకుంటూ సాగు, తాగు నీరు దిగువ ప్రాంతాలకు చేరడంతో దివిసీమ ప్రజలు పలు వ్యాధులు భారీన పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆ దిశ గా పంట కాలువలను వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు లేని పంట కాలువలుగా అభివృద్ధి చేయాలని దివిసీమ ప్రజలు కోరుతున్నారు. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా పారవేసే వారిపై పంచాయితీల ద్వారా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# తాగునీటి సరఫరాని నిరంతరం పర్యవేక్షిస్తుండండి







## ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ అధికారులకు ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డా. ఏ మహేష్ గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా చిట్టినగర్ బూస్టర్ పంప్ హౌస్, కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్,56 డివిజన్, ఏపీఐఐసీ కాలనీలో పర్యటించి అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా చిట్టి నగర్‌లో ఉన్న బూస్టర్ పంపును పరిశీలించారు ప్రజలకు తాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. తదుపరి కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ లో చీఫ్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అనంతరం 56వ డివిజన్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటింటిలో నీటి నమూనాలను సేకరించి క్లోరిన్ రెసిడ్యుఅల్ పరీక్షలను నిర్వ హించారు. నీటి సరఫరా చేసే ఏ ప్రదేశంలో అయినా ఎటువంటి కలుషితం లేకుండా నిరంతరం పరీక్షలు నిర్వహించేటట్లుగా ఎప్పటికప్పుడు పటిష్టంగా పర్యవేక్షణ చేస్తూ సైడ్ డ్రైన్‌లల్లో తాగునీటి పైపులు కలవకుండా అసిస్టెంట్ ఇంజనీర్లు జూలై 20 కల్లా తమ పరిధిలో ఎటువంటి తాగునీటి పైప్లైన్లు డ్రైన్ ల వద్ద కలుషితం జరగటం లేదని ధ్రువీకరించాలని, అసిస్టెంట్ ఇంజనీర్ల దగ్గరుండి సేకరించిన ఆధ్రువీకరణ పత్రంని, డీఈలు నిర్ధారించాలని, వాటిని చివరిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి చీఫ్ ఇంజనీర్ వరకు అందరు ధృవీకరించి ఆ పత్రాలను సమర్పించాలని అన్నారు. ధ్రువీకరించిన తర్వాత ఎక్కడైనా సరే డ్రైన్ లో తాగునీటి పైపులైన్లు కనబడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి ఏపీఐఐసీ కాలనీలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పారిశుద్ధ్యని నిర్వహణ ఎప్పటికప్పుడు సరిగ్గా నిర్వహించాలని. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని. కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ప్రజా ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్‌తో పాటు చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వన్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ వన్ డాక్టర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మనుషులకు ప్రాణాంతకం కోనో కార్పస్





పక్షి కూడా వాలని చెట్టు

## ప్రపంచాన్ని మెప్పించిన మొక్క
## నేడు మానవుని పాలిట శాపం
## అనేక వ్యాధులకు ఇది నెలవు అని హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కోనో కార్పస్ ( ఏడు ఆకుల చెట్టు )మొక్కలు అందంగా కనిపిస్తాయని, కంటికి ఇంపుగా ఉంటాయని అనుకున్నారు. విదేశాల్లో వీటిని చూసి మనస్సు కూడా పారేసుకున్నవారు కో కొల్లలు. చక్కగా దిగుమతి చేసుకుని ఈ మొక్కలను ఊరూరా నాటించారు. అవి ఎదుగుతున్న క్రమంలో వాటి అసలు నిజం తెలిసింది. ఆ అందమైన మొక్క వెనుక విషం దాగి ఉందని, మనిషి మనుగడకు అది ప్రాణాంతకం అని, ఈ చెట్టు మీద కనీసం పక్షి కూడా వాలదని అనేక వ్యాధులకు అది కారకం అవుతుందని నిపుణులు కూడా హెచ్చరించారు. అప్పటికే ఈ మొక్క ఊరూరా విస్తరించింది. దీంతో అధికారులు వాటిని తొలగించే పనిలో పడిపోయారు. కానీ ఆ కార్యక్రమం మాత్రం ఎక్కడా సజావుగా సాగలేదు. ఇప్పటికైనా తొందర పడకపోతే ప్రమాదమే. శంఖువు రూపంలో పెరుగుతుంది కాబట్టి దీనికి కోనో కార్పస్ అని పేరు వచ్చింది. పర్యావరణ రక్షణలో వాతావరణాన్ని సమతుల్యంగా ఉంచ దంతో వృక్షాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షాలను మనం కాపాడితే అవి తిరిగి మనకు ఆక్సిజన్ అందచేసి కాపాడతాయని అంటారు. ఇదే తరుణంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏటా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం పెద్ద ఎత్తున మొక్కలు నాటించడం. ఇలా ఎదుగుతున్న వాటిలో పక్షులు వాలని చెట్టు కూడా ఉన్నాయంటే నమ్మగలమా ? నమ్మి తీరాల్సిందే అని అంటున్నారు నిపుణులు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలలో ఎక్కువ శాతం కోనో కార్పస్ జాతికి చెందినవే పట్టణాల నుండి పల్లెల వరకు రోడ్డుకు ఇరువై పులా నాటారు. తక్కువ కాలంలో ఎక్కువ ఎత్తు పెరుగుతాయని ఆశించిన ప్రజలకు ఆ ఆశ కొద్ది రోజులకే నిరాశ మిగిల్చింది. గతంలోనే విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో ఈ మొక్కలు హానికరం అని తలచి తొలగించినప్పటికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నూతనంగా ఈ మొక్కల వల్ల భూగర్భ జలాలు అడుగంటుతాయని చెప్పడంతో మరలా ప్రజలు ఆ మొక్కలను తొలగించేందుకు సమాయత్తం అవుతున్నారు.

# ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల అధికధరల నియంత్రణకు, ధరల స్థిరీకరణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గనులు భూగర్భ జల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన కంది పప్పు, స్టీమ్డ్ బియ్యాన్ని తక్కువ ధరకు అందించాలన్న లక్ష్యంతో రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. స్థానిక రైతు బజార్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను గురువారం జాయింట్ కలెక్టర్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు బజార్ల ద్వారా కంది పప్పు, స్టీమ్డ్ బియ్యం విక్రయాలను గురువారం ప్రారంభించామన్నారు. బహిరంగ మార్కెట్ ధరల కన్నా తక్కువగా నాణ్యమైన బియ్యం, కంది పప్పును అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో తొలుత రైతు బజార్లకు శ్రీకారం చుట్టిందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. రైతు బజార్ల ద్వారా రైతులే నేరుగా తమ ఉత్పత్తులను ప్రజలకు విక్రయించే సౌకర్యాన్ని కల్పించామన్నారు. గతంలో తాము మచిలీపట్నంలో రెండవ రైతు బజారును ఏర్పాటు చేయగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, దీనిని కూడా పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. వచ్చే నెల నుండి రేషన్ షాపుల ద్వారా పంచదార కూడా సరఫరా చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బియ్యం కందిపప్పు వంటి నిత్యవసరాలు మార్కెట్ ధరల కంటే తక్కువగా ఫైన్ రకం బిపిటి/సోనామసూరి రా రైస్ కేజీ రు.48/-, స్టీమ్ రైస్ కేజీ రు.49/-, దేశవాళీ కందిపప్పు కిలో రూ.160/-, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తొలుత జాయింట్ కలెక్టర్ రైతు బజార్లో కూరల ధరలు, రేట్ల పట్టికలు పరిశీలించారు. బోర్డు పై ప్రదర్శించిన ధరలకే విక్రయిస్తున్నది లేనిది వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. విక్రయదారులు, వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతు బజారు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరపాలని, వినియోగదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆర్డీవో ఎం వాణి, డీఎస్ఓ వి. పార్వతి, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు,తాసిల్దారు వెంకటేశ్వరరావు తదితర అధికారులతో పాటు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, కుంచె నాని, లంకె నారాయణ ప్రసాద్, కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కుటుంబ నియంత్రణ అవలంబించిన దంపతులకు లక్కీ డీప్

**విజయవాడ బ్యూరో, జులై 11, మేజర్ న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారతదేశానికి కొత్త కుటుంబ ప్రణాళిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణం నినాదంతో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జేసీ సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులు వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన ప్రత్యేక గోడపత్రికను ఆవిష్కరించారు. ఆరోగ్యకర కుటుంబ నియంత్రణ పద్ధతులు అవలంభించిన దంపతుల్లో లక్కీ డీప్ నిర్వహించి గుర్తించిన విజేతలకు నగదు బహుమతులు ప్రకటించారు. ప్రతి జంటకూ రూ. 5 వేలు చొప్పున బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, డీఐవో డాక్టర్ అమృత, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి జిల్లా కార్యాలయం నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సందర్భంగా నాయుడు బడ్డీ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జి.గీతాబాయి మాట్లాడుతూ 1990 నుండి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం పాటించుట జరుగుతుందన్నారు. జనాభా పెరుగుదల, పర్యావరణం, అభివృద్ధికి వాటి సంబంధాలు, సంబంధిత సమస్యలపై ప్రపంచ స్టేట్ హోల్డర్ల యొక్క దృష్టిని కేంద్రీకరించడానికి చేసే ప్రయత్నంలో ఇది ఒక భాగమే. ఆరోగ్య సంరక్షణను అందించటానికి జనాభా సమాచారాన్ని సేకరించుట, విశ్లేషించుట, దానిని ఉపయోగించుటలో ప్రాముఖ్యతను వివరించారు. జనాభాకు సంబంధించిన లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యమును మెరుగుపరుచుట జరుగుతుందని, తల్లి, బిడ్డ శ్రేయస్సుకోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరము అనే నినాదం ను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని కోరారు. ఈ ర్యాలీలో బి.శివ సాంబి రెడ్డి, హెచ్ఈఈఓ.,బి.రాజేంద్ర కుమార్ హెచ్.ఈ., జిల్లా మలేరియా విభాగం సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బోధనా సిబ్బంది, నర్సింగ్ విద్యార్థునులు ప్లే కార్డులు ధరించి పాల్గొన్నారు

## ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి



### పారదర్శక సేవలు అందించడంతో పాటు

## సహకార వృద్ధే లక్ష్యం

**రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా సహకార వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో సహకార సమాచారం పుస్తకాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. సహకార వ్యవస్థను ప్రక్షాళన చేసి పారదర్శకంగా సహకార సేవలు రైతులకు చేరువ చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో సహకార సమాచారం మాస పత్రిక (మేగ్జైన్) ప్రారంభం అవడం మంచి పరిణామం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారిచే నిర్వహించబడు వివిధ సహకార శిక్షణా కార్యక్రమాల గురించి సభ్యులు మంత్రికి వివరించారు. ప్రతి నెలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలన్నిటికీ, ప్రజాప్రతినిధులకు సహకార బ్యాంకులకు సహకార సమాచారం పుస్తకాన్ని పంపిణీ చేయనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ పత్రికలో సహకార సంఘముల విజయ గాథలు, సహకార సంఘములలో ఇటీవల పరిణామాలు గవర్నమెంట్ చేయబడిన జీవోలు ప్రచురించుట జరుగునని తెలియజేశారు. రాష్ట్ర సహకార యూనియన్ చే నిర్వహించబడుచున్న ఆరుమాసముల డిప్లమో ఇన్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ రాష్ట్రంలోని నాలుగు సహకార శిక్షణా కేంద్రంలో నిర్వహించబడుతున్నదని తెలిపారు. యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిమూలం వెంకటేశ్వరరావు, సెక్రటరీ సిహెచ్ వి రామారావు ట్రెజరర్ సోమేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ ఎం రామ్మోహ న్రావు, రామదాసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు ఏపీ ఎంపీఏ నేతల అభినందన



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇటీవల ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన జనసేన నేత, సీనియర్ జర్నలిస్ట్, పిడుగు హరిప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ పీ ఎం పి ఏ) రాష్ట్ర నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్ ను ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ నేతృత్వంలో గురువారం కలిసి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు చిరు సత్కారం చేసి అభినందించారు. అనంతరం ఏపీ ఎంపీఏ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై శాసనమండలిలో చర్చించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు పసుపులేటి చైతన్య, తాళ్లూరు అనిల్ కుమార్, మానేపల్లి మల్లికార్జునరావు, పుట్టి కృష్ణ ప్రసాద్, కోట రాజా, హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలకు ట్రిపుల్ ఐటి సీట్లు





**నూజివీడు, మేజర్ న్యూస్ :** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థునులకు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించడం జరిగిందని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఐటి ప్రకటించిన ఫలితాలలో నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఆముదాల అను(570), ఒంగోలు ట్రిపుల్ ఐటిలో తల్లిబోయిన కావ్య(570) లు సీట్లు సాధించడం జరిగిందన్నారు. విద్యార్థునులు ఈ సీట్లు సాధించడంపట్ల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేయటం జరిగినది. ఈ సంవత్సరము కూడా ఎక్కువ సీట్లు సాధించడానికి కృషి చేస్తామని ఉపాధ్యాయులు లక్ష్మి, మల్లేశ్వరి, విఠల్ బాబు, కోటేశ్వరమ్మ, మనోహారం, రంగారావు, మోహన్ రావు, సాకారవి, బాలు, సౌజన్య, కృష్ణవేణి తెలిపారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ





**రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక**

**250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారి అనుసంధానం**

**మ్యాచింగ్ గ్రాంటు 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతాం**

**ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతోపాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఎ.ఐ.ఐ.బి.) అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎ.ఐ.ఐ.బి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి పవన్ కళ్యాణ్కి వివరించారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడుతుందని చెప్పారు. నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి ఉంటుందని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు సమకూరిస్తే బ్యాంకు రూ.125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు.

**గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం**

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వం హయాంలో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడింది. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదారులు అందుబాటులోకి వచ్చేవి. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలి. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్ లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలి. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంటును 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామ"న్నారు. ఈ సమావేశంలో ఎ.ఐ.ఐ.బి. అధికారులు ఫర్హాద్ అహ్మద్, డా.అశోక్ కుమార్, శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, ఏపీఆర్ఆర్పీ అధికారులు సి.వి.సుబ్బారెడ్డి, పి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సరుకులు అందాలి



**రాష్ట్ర వ్యాప్తంగా 282 కౌంటర్లు ఏర్పాటు**

**నూజివీడు రైతుబజార్ వద్ద బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నూజివీడు రైతుబజార్ వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ను ఆయన ప్రారంభించారు. షాపులోని సరుకుల నాణ్యత, తూకంలను పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయంగా సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు పట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 282 ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం, కందిపప్పు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నేడు ప్రజాపాలన ప్రారంభమైందనీ, ఇక నుండి ప్రతి ఒక్కరికీ మేలు జరగబోతోందనీ మంత్రి పార్థసారథి భరోసా ఇచ్చారు. ప్రత్యేక కౌంటర్లో కందిపప్పు (దేశవాళీ వెరైటీ )కేజీ రూ.160 (బహిరంగ మార్కెట్ ధర కేజీ రూ.181 ), బిపిటి/సోనా మసూరి - ఫైన్ రైసు(స్టీము) కేజీ రూ.49 (బహిరంగ మార్కెట్ ధర.55.85 పై), బిపిటి/ సోనా మసూరి -ఫైన్ రైసు (రా రైస్) కేజీ రూ.48 (బహిరంగ మార్కెట్ ధర.52.40 పై.) ధరలకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారన్నారు. గత 6 నెలల నుండి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని దాన్ని అరికట్టి సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే సరుకులు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆలోచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన తదనంతరం రైతుబజారుల్లో ఈ ప్రత్యేక కౌంటర్ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్డివో వై.భవానీశంకరి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.